TGTEL/26/A4985

# ఆదాబ్ సైబరాబాద్

# ADAAB CYBERABAD

ఎడిటర్ శివ కుమార్ బిఎస్ | సంపుటి : 1 సంచిక : 04 | బుధవారం, జూన్ 17, 2026 , | పేజీలు - 4 | వెల: 5/-

## బీజేపీ తొత్తుగా కేంద్ర ఎన్నికల సంఘం



**సంగారెడ్డి, జూన్16:** ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారత్ అని తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. అలాంటి దేశంలో కేంద్ర ఎన్నికల సంఘం (సీఈసీ) బీజేపీకి తొత్తుగా మారిందని ఆరోపించారు. 2002లో ఎస్ఐఆర్ ప్రక్రియ పారదర్శకంగా జరిగిందని.. కానీ ప్రస్తుతం వారికి ఓట్లు పడవనుకుంటే వాటిని తొలగిస్తుందన్నారు. మతతత్వ పార్టీలకు ప్రయోజనం చేకూరేలా ఎస్ఐఆర్ ప్రక్రియ నిర్వహించే కుట్ర జరుగుతుందని విమర్శించారు. మంగళవారం సంగారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎస్ఐఆర్‌పై బూత్ లెవెల్ ఏజెంట్ల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో టీపీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. పశ్చిమ బెంగాల్ లో ఎస్ఐఆర్ పేరుతో 92 లక్షల ఓట్లను అక్రమంగా తొలగించారని వివరించారు. ఈ ఎస్ఐఆర్ ప్రక్రియలో ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డితోపాటు తన ఓటు గల్లంతు అయినా ఆశ్చర్య పోనక్కర్లేదని మహేశ్ కుమార్ గౌడ్ వ్యంగ్యంగా అన్నారు. తమ ఓట్లు క్షేమంగా ఉండాలంటే బీఎల్ఏ కీలకంగా పని చేయాల్సి ఉందని చెప్పారు. రాజకీయాల్లో తనకు దామోదర రాజనర్సింహ ఓనమాలు నేర్పించారని గుర్తు చేసుకున్నారు. ఈ దేశంలో అతికొద్ది మంది నిజాయితీపరుల్లో మీనాక్షి నటరాజన్ ఒకరని పేర్కొన్నారు. రాజ్యసభ నామినేషన్ పత్రాన్ని తిరస్కరించారని తెలిపారు. బీజేపీ వాళ్లకి కనికరం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# సన్నవడ్ల విత్తనాలను సబ్సిడీపై ఇవ్వాలి

- వ్యవసాయ శాఖపై సీఎం సమీక్ష
- ఏడు రకాల సన్నవడ్ల విత్తనాలను సబ్సిడీపై ఇవ్వాలన్న సీఎం రేవంత్ రెడ్డి
- అదనపు కలెక్టర్లకు యూరియా పంపిణీ బాధ్యత అప్పగించాలని ఆదేశం

**హైదరాబాద్ :** విత్తనాల సరఫరా నుంచి పంట ఉత్పత్తుల కొనుగోళ్ల వరకు సమగ్ర ప్రణాళికతో నిర్దిష్ట కార్యచరణ అమలు చేయాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. వచ్చే వ్యవసాయ సీజన్ సాఫీగా జరిగేలా ఉన్నతాధికారుల కమిటీని ఏర్పాటు చేశారు. బోనస్ వచ్చే ఏడు రకాల సన్న వడ్ల విత్తనాలను రైతు వేదికల్లో సబ్సిడీ రేట్లతో అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఎరువుల పంపిణీలో పారదర్శకత, వేగం పెంచేందుకు అన్ని రకాల ఫెర్టిలైజర్లను యాప్ ద్వారానే బుక్ చేసే విధానం తీసుకురావాలని అన్నారు. రామగుండం కర్మాగారంలో ఉత్పత్తయ్యే ఎరువులు అత్యధికంగా తెలంగాణకే కేటాయించేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. రాష్ట్రంలోని అన్ని పార్టీల ఎంపీలతో సమావేశం నిర్వహించి, ఎరువులపై వాస్తవ పరిస్థితిని వివరించాలని సీఎం తెలిపారు.

రైతుల వివరాల నమోదు : రైతులకు విత్తనాల సరఫరా నుంచి పండించిన పంట ఉత్పత్తుల కొనుగోళ్ల వరకు సమగ్ర ప్రణాళికతో పాటు నిర్దిష్ట కార్యాచరణ అమలు చేయాలని సీఎం అదేశించారు. పంట వేసినప్పటి నుంచే రైతుల వివరాల




నమోదు, పంటల వివరాల రికార్డులు, దిగుబడి అంచనాలు, ధాన్యం కొనుగోళ్ల వరకు ప్రతి దశలో వ్యవసాయ శాఖకు పూర్తి అవగాహన ఉండాలని స్పష్టం చేశారు. ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీ బోధి పెవిలియన్?లో రానున్న వ్యవసాయ సీజన్‌పై సమీక్ష నిర్వహించారు. ధాన్యం కొనుగోళ్లలో రైతులు ఇబ్బంది పడకుండా చేపట్టాల్సిన చర్యలపై రైతు కమిషన్, అగ్రికల్చర్ యూనివర్సిటీ, వ్యవసాయ నిపుణులు ఇచ్చిన సూచనలను సమీక్షించారు. వచ్చే సీజన్ కొనుగోళ్లు సాఫీగా జరిగేలా ఇప్పుడే ఉన్నతాధికారుల కమిటీ ఏర్పాటు చేయాలని అదేశించారు. వ్యవసాయ శాఖ కార్యదర్శి ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ డైరెక్టర్, పౌరసరఫరాల శాఖ ఎండీ, ప్రణాళిక శాఖ కార్యదర్శి సభ్యులుగా కమిటీ ఏర్పాటు చేశారు. అందుబాటులో 7 రకాల సన్న వడ్ల విత్తనాలు : కనీస మద్దతు ధరలు కేంద్రం నిర్దేశించిన కోటాకు అనుగుణంగా రాష్ట్రంలో పంట ఉత్పత్తుల కొనుగోళ్లు సాఫీగా జరిగేలా అన్ని చర్యలు చేపట్టాలని సీఎం సూచించారు. ధాన్యం కొనుగోళ్ల సమయంలో అకాల వర్షాలు, తూకం, రవాణా, నిల్వ, మార్కెటింగ్ వంటి అంశాలపై ముందుగానే కార్యాచరణ సిద్ధం చేయాలన్నారు. సన్న వడ్లు పండించే రైతులకు బోనస్ ఇస్తున్నారు. ఈ నేపథ్యంలో 7 రకాల సన్న వడ్ల విత్తనాలను రైతు వేదికల్లో సబ్సిడీ రేట్లతో అందుబాటులో ఉంచాలని సీఎం ఆదేశించారు.

## సింగపూర్ సమ్మిట్‌లో సీఎం చంద్రబాబు నాయుడు

# 'ఏఐ అమరావతి' రోడ్‌మ్యాప్..!



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సింగపూర్ పర్యటనలో రెండో రోజు అత్యంత బిజీగా గడిపారు. అక్కడ జరుగుతున్న అంతర్జాతీయ 'వరల్డ్ సిటీస్ సమ్మిట్'లో ఆయన ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. సమ్మిట్‌లోని లీడర్షిప్ ప్లీనరీ-2లో 'కెన్ స్మార్ట్ సిటీస్ లవ్ హ్యూమన్స్' అనే వినూత్న అంశంపై సీఎం చంద్రబాబు ప్రసంగించారు. గతంలో తాను ఐటీ రంగంలో వేసిన అడుగులు నేడు తెలుగువారిని గ్లోబల్ లీగ్‌లో ఎలా నిలబెట్టాయో వివరిస్తూనే.. భవిష్యత్తు అమరావతి రాజధాని నగర గ్లోబల్ విజన్‌ను ప్రపంచ దేశాల ప్రతినిధుల ముందు ఉంచారు. నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తాను తీసుకున్న ఐటీ నిర్ణయాల ఫలితాలను సీఎం ప్రపంచ వేదికపై గర్వంగా పంచుకున్నారు. సరిగ్గా 25 ఏళ్ల క్రితం నేను ఐటీ గురించి మాట్లాడినప్పుడు చాలామంది ఆశ్చర్యపోయారు. కానీ ఆ రోజు 'ఫస్ట్ మూవర్ అడ్వాంటేజ్' తీసుకోవడం వల్లే ఈరోజు ప్రపంచవ్యాప్తంగా తెలుగువాళ్లు తలసరి ఆదాయంలో ముందంజలో ఉన్నారు. నాడు మేము శ్రమించి నిర్మించిన సైబరాబాద్.. నేడు తెలంగాణ రాష్ట్రానికి ప్రధాన ఆదాయ వనరుగా మారింది. నాడు ఐటీ వేవ్ ఉంటే, నేడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ () ప్రపంచాన్ని శాసిస్తోందని..కానీ నేడు అక్కడ ఎకరం భూమి మార్కెట్ విలువ అక్షరాలా రూ.200 కోట్లకు పెరిగింది. విజనరీ లీడర్షిప్‌తో అభివృద్ధి చేస్తే ఎంతటి సంపద సృష్టి సాధ్యమో చెప్పడానికి సైబరాబాద్ కంటే గొప్ప ఉదాహరణ లేదు అని ట్రేడ్ వర్గాలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు.

## జవాబుదారీతనం అనే పరీక్షలో

# బీజేపీ ఫెయిల్



**న్యూ ఢిల్లీ :** పేపర్ల లీకేజీ, పరీక్షల అక్రమాలు జరిగినప్పటికీ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయకపోవడంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మంగళవారం తీవ్ర విమర్శలు చేశారు. సదరు మంత్రిని రాజీనామా చేయమని కోరకపోవడం ద్వారా మోదీ సర్కార్ జవాబుదారీతనం అనే పరీక్షలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. జూన్ 21న జరగనున్న నీట్-యూజీ 2026 రీ-ఎగ్జామ్‌కు ముందు టెలిగ్రామ్ మెసేజింగ్ యాప్?పై కేంద్ర ప్రభుత్వం ఆంక్షలు విధించడాన్ని కూడా ఆయన ఎక్స్? వేదికగా తప్పుపట్టారు."నీట్ రీ-టెస్ట్ కోసం మోదీ సర్కార్ టెలిగ్రామ్ యాప్?ను తాత్కాలికంగా బ్లాక్ చేసింది. కానీ కోట్లాది మంది యువత భవిష్యత్తును బ్లాక్ చేసిన తమ విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ని రాజీనామాను ప్రధాని మోదీ కోరాలి. దేశంలోని చైతన్యవంతులైన యువత కేవలం ఒక్కటే డిమాండ్ చేస్తున్నారు. అదే ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా. ఇది జవాబుదారీతనానికి మొదటి పరీక్షగా మారింది. దురదృష్టవశాత్తు బీజేపీ ఈ పరీక్షలో పూర్తిగా విఫలమైంది."భారత వైమానిక దళాన్ని రంగంలోకి దించడం, టెలిగ్రామ్‌ను బ్లాక్ చేయడం లేదా పేపర్ లీక్ మాఫియాను రక్షించేందుకు చిన్న చేపలను పట్టుకోవడం- ఇవన్నీ మోదీ ప్రభుత్వం చేయాల్సి వస్తోంది. ఎందుకంటే గత 10 ఏళ్లలో 90 పేపర్ లీక్?లు జరిగాయి. ఈ మోసం, అవినీతి వల్ల 9 కోట్ల మంది యువత నష్టపోతున్నారు. కప్పిపుచ్చుకుంటుంది" అని ఖర్గే ప్రశ్నించారు.

# ఇంటి నుంచే యూరియా

## బుకింగ్ చేసుకునే సౌకర్యం



**కామారెడ్డి, జూన్16:** రైతులకు పారదర్శకంగా యూరియా పంపిణీ చేస్తామని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. మంగళవారం కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డిలో మంత్రి మాట్లాడుతూ.. క్యూ లైన్లు అవసరం లేకుండా ఇంటి నుంచే యూరియా బుకింగ్ చేసుకునే సౌకర్యాన్ని రైతులకు కల్పిస్తామన్నారు. ఫర్టిలైజర్ యాప్ ద్వారా ఇప్పటికే 4.06 లక్షల మంది రైతులు బుకింగ్ చేసుకున్నారని వివరించారు. మొత్తం13.22 లక్షల యూరియా బస్తాల బుకింగ్ చేసుకుంటే.. 84.6 శాతం పంపిణీ పూర్తి చేశామని తెలిపారు. రాష్ట్రంలో 90.22 లక్షల యూరియా బస్తాల భారీ నిల్వలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. రైతుల సూచనలతో ఫర్టిలైజర్ యాప్‌లో నిరంతర మార్పులు చేస్తున్నట్లు చెప్పారు.స్మార్ట్ ఫోన్ లేని రైతులకు టోల్ ఫ్రీ ద్వారా యూరియా బుకింగ్ చేసుకునే అవకాశాన్ని కల్పించామని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి పేర్కొన్నారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ టోల్ ఫ్రీ సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ యాప్ వినియోగంలో నిజామాబాద్ జిల్లా రైతులు రాష్ట్రంలో ముందంజలో ఉన్నారని ప్రశంసించారు. యూరియా బ్లాక్ మార్కెటింగ్, అక్రమ రవాణాకు చెక్ పెట్టేందుకే ఈ డిజిటల్ విధానం అమల్లోకి తీసుకొచ్చినట్లు వివరించారు. పరిస్థితుల ప్రభావం ఉన్నా యూరియా కొరత రానివ్వమని రైతులకు ఈ సందర్భంగా మంత్రి తుమ్మల భరోసా కల్పించారు. పెద్దరైతులు ఆందోళన చెందవద్దని.. అందరికీ సమానంగా ఎరువుల పంపిణీ చేస్తామన్నారు. అధిక యూరియా వినియోగం భూసారానికి హానికరం అని రైతులను ఆయన హెచ్చరించారు. ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది తక్కువ వర్షాలు వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో అప్రమత్తంగా రైతులకు స్పష్టం చేశారు.

# హైదరాబాద్ మెట్రోపై మాకు వివక్ష లేదు

**హైదరాబాద్ :** గతంలో మెట్రో ఫేజ్-1కు కేంద్రం రూ.1250 కోట్లు ఇచ్చిందన్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి దేశవ్యాప్తంగా మిగతా మెట్రోల మాదిరిగానే హైదరాబాద్ మెట్రోకు కేంద్ర సహకారం ఉంటుందని తెలిపారు. సాంకేతిక, ఆర్థిక విషయాలు చర్చించి రాష్ట్ర ప్రభుత్వాలు సహకరిస్తే సాకారమవుతాయని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి విమర్శల నేపథ్యంలో దిల్లీలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు.

తెలంగాణ ప్రజలకు జవాబుదారీ : తెలంగాణ కావున, కిషన్ రెడ్డి వద్దంటే ప్రాజెక్టులు ఎక్కడా ఆగవని, అనాలోచితంగా, దుందుడుకుగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడటం సమంజసం కాదని హితవు కిషన్ రెడ్డి పలికారు. తెలంగాణ అభివృద్ధి పట్ల తమకు చిత్తశుద్ధి ఉందని స్పష్టం చేశారు. మోదీకి, తనకు, కేంద్రానికి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ సర్టిఫికెట్ అవసరం లేదని ఎద్దేవా చేశారు. తామ రేవంత్ రెడ్డికి జవాబుదారీ కాదని, తెలంగాణ ప్రజలకు జవాబుదారీ అని వెల్లడించారు.హామీలు తూచా తప్పకుండా అమలు చేస్తున్నాం : తెలంగాణ అభివృద్ధి కోసం 12 ఏళ్లుగా పని చేశామని, ఇప్పుడూ పని చేస్తామని, తెలంగాణకు ఇచ్చిన హామీలు తూచా తప్పకుండా అమలు చేస్తున్నామని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ బిడ్డగా, ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పోరాటం చేశానని, ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం దిల్లీకు వచ్చి రెండుసార్లు ధర్నా చేశామని గుర్తు చేశారు. బిల్లు ఆమోదం పొందిన తర్వాతే ఏపీ భవన్‌లో ఆమరణ దీక్ష విరమించానని గుర్తు చేశారు.ప్రధాని చేతుల మీదుగా



ఫేజ్-2 ప్రారంభించాం : తెలంగాణ, హైదరాబాద్ అభివృద్ధి పట్ల మాకెవరూ పాఠాలు చెప్పనక్కర్లేదన్న కేంద్రమంత్రి హితవు పలికారు. రైల్వేస్టేషన్ల అభివృద్ధి కోసం నాడు కేసీఆర్, ఇప్పుడు రేవంత్‌రెడ్డికి లేఖలు రాశానని తెలిపారు. రేవంత్ రెడ్డి కోరితే రైల్వేస్టేషన్ల అభివృద్ధి పనులు చేపట్టలేదని, కేంద్ర ప్రభుత్వం బాధ్యతగా తీసుకుని అభివృద్ధి పనులు చేపట్టిందని పేర్కొన్నారు. ఎంఎంటీఎస్ ఫేజ్-2 కోసం కేసీఆర్ సహకరించకలేదని ఆరోపించారు. కేసీఆర్ సహకరించకపోయినా ప్రధాని చేతుల మీదుగా ఫేజ్-2 ప్రారంభించామన్నారు. తెలంగాణకు రాదనుకున్న రైల్వే ఫ్యాక్టరీని సాధించామని, ఏ పార్టీల ప్రభుత్వాలు ఉన్నా అన్ని రాష్ట్రాలకు కేంద్రం సహకారం అందిస్తోందని స్పష్టం చేశారు.

## జీ-7 సదస్సులో ప్రత్యేక ఆకర్షణగా మోదీ, ట్రంప్


**- ట్రేడ్ డీల్‌పై చర్చ**

**ఫ్రాన్స్:** ఫ్రాన్స్‌లోని ఎవియాన్ వేదికగా జరుగుతున్న 52వ జీ-7 శిఖరాగ్ర సదస్సులో భారత ప్రధాని నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. జీ-7 సదస్సులో భాగంగా ఏర్పాటు చేసిన సంప్రదాయ 'ఫ్యామిలీ ఫోటో' సెషన్ తర్వాత ప్రధాని నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కొద్దిసేపు ముచ్చటించారు. ఇద్దరు నేతలు కరచాలనం చేసుకోగా, మోదీ భుజంపై ట్రంప్ ఆప్యాయంగా తట్టారు. గతేడాది ఫిబ్రవరిలో వాషింగ్టన్‌లో జరిగిన పర్యటన తర్వాత వీరిద్దరూ నేరుగా కలుసుకోవడం ఇదే తొలిసారి. ఆ తర్వాత జరిగిన అవుట్‌రీచ్ సెషన్‌లోనూ ఇరు దేశాల అధినేతలు పక్కాపక్కనే కూర్చుని చర్చల్లో పాల్గొన్నారు. అంతకుముందు సదస్సు ప్రాంగణానికి చేరుకున్న ప్రధాని మోదీకి ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ ఘన స్వాగతం పలికారు.

## తెలంగాణ అభివృద్ధికి

# కట్టుబడి ఉన్నాం

**కరీంనగర్, జూన్ 16:** తెలంగాణ అభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉందని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ స్పష్టం చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. మెట్రో ప్రాజెక్టును అడ్డుకోవాల్సిన అవసరం కిషన్ రెడ్డికి లేదన్నారు. అర్థంలేని ఆరోపణలను పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. కాంగ్రెస్ సర్టిఫికెట్ తమకు అవసరం లేదని వ్యాఖ్యానించారు. 'సర్' విషయంలో కాంగ్రెస్ గందరగోళం చేస్తోందని మండిపడ్డారు. బంగ్లాదేశ్ వాళ్లకు ఓటు ఇవ్వాలా అని ప్రశ్నించారు. ఇతర దేశాల వారి ఓట్లను తొలగించాలని కాంగ్రెస్ ఎందుకు డిమాండ్ చేయడం లేదని కేంద్ర మంత్రి నిలదీశారు. మావోయిస్టులు చివరికి సాధించింది ఏంటి అని కేంద్ర మంత్రి ప్రశ్నించారు. తుపాకీ గొట్టంతో అమాయకులు ప్రాణాలు



కోల్పోయారని.. అభం శుభం తెలియని మైనర్లు ప్రాణాలు కోల్పోయారన్నారు. చివరికి మావోయిస్టు సంస్థని నిషేధానికి గుర య్యేలా చేశారని వ్యాఖ్యానించారు. తుపాకీ గొట్టం ద్వారా ఏమీ సాధించలేమని మావోయిస్టు అగ్ర నేతలు కూడా గుర్తించారని.. కేంద్రానికి సహకరించి చాలామంది లొంగిపోయారన్నారు. మావోయిస్టులు ఇక లేరని అన్నారు.

# తాగునీటి సరఫరాలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం: కొలుకుల జగన్

**– జగద్గిరిగుట్ట నీటి సమస్య పరిష్కారానికి బీఆర్ఎస్ ధర్నా**







**ఆదాబ్ సైబరాబాద్, కుత్బుల్లాపూర్ :** జగద్గిరిగుట్ట ప్రాంతంలో నెలకొన్న తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం జలమండలి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జగద్గిరిగుట్ట మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జగద్గిరిగుట్ట ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా నిరంతరాయంగా నీటి సరఫరా జరిగేదని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు గోదావరి, కృష్ణా జలాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చి తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించామని గుర్తు చేశారు. ఎమ్మెల్యే కేపీ వివేకానంద, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో పలు రిజర్వాయర్లు నిర్మించి ప్రతి ఇంటికి తాగునీరు అందించేలా చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. అయితే గత రెండేళ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల జగద్గిరిగుట్ట ప్రాంతంలో మళ్లీ నీటి సమస్య తీవ్రరూపం దాల్చిందని ఆరోపించారు. నీటి నిల్వ కోసం రిజర్వాయర్లు ఉన్నప్పటికీ ప్రజలకు సక్రమంగా నీటిని సరఫరా చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. సమస్య పరిష్కారం కోసం ఇప్పటికే పలుమార్లు జలమండలి కార్యాలయం ఎదుట నిరసనలు చేపట్టి, అధికారులకు వినతిపత్రాలు అందజేసినా స్పందన లేకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తాగునీటి సమస్యను పరిష్కరించాలని, లేకపోతే స్థానిక మహిళలతో కలిసి బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ డివిజన్ అధ్యక్షుడు రుద్రా అశోక్, మల్లేష్ గౌడ్, వేణు యాదవ్, పాపయ్య గౌడ్, దాసు, విట్టల్ ముదిరాజ్, నరసయ్య, వెంకటేష్, తోక యాదగిరి, సతీష్, మహేందర్, ఖలీల్, త్రివేణి మధు, మనోజ్, అంజయ్య, ప్రభాకర్, నర్సింహారెడ్డి, ఖయ్యూం, సంతోష్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఫతేనగర్ సమస్యలపై ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమీక్ష

**– అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు**





**ఆదాబ్ సైబరాబాద్, కూకట్‌పల్లి :** కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని ఫతేనగర్ డివిజన్‌లో నెలకొన్న ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమీక్షా సమావేశం నిర్వహి ంచారు. మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్‌తో కలిసి హరిజన బస్తీలోని జీహెచ్ఎంసీ కమ్యూనిటీ హాల్‌లో జరిగిన ఈ సమావేశంలో ప్రజా సమస్యలను తెలుసుకుని అధికారులకు పలు సూచనలు చేశారు. సమావేశానికి ముందు ఎమ్మెల్యే క్షేత్రస్థాయిలో పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. దీనదయాళ్ నగర్ బ్రిడ్జి ఎత్తు పెంపు పనులపై సమీక్ష నిర్వహించగా, ప్రస్తుతం టెండర్ ప్రక్రియ కొనసాగుతోందని, వచ్చే నెలలో పనులు ప్రారంభిస్తామని ఎస్ఎండీపీ ప్రాజెక్టు అధికారి రాజ్యలక్ష్మి తెలిపారు.


అనంతరం ఆర్‌యూబీ (రోడ్ అండర్ బ్రిడ్జి) నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే, పనులు మందకొడిగా సాగడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

శివనగర్‌లో ఆర్‌యూబీ నిర్మాణం కారణంగా ఇళ్లు కోల్పోయే కుటుంబాలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని స్థానికులకు హామీ ఇచ్చారు.

సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా కూకట్‌పల్లి నియోజకవర్గాన్ని, ఫతేనగర్ డివిజన్‌ను విభజించడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. ప్రభుత్వ పథకాలు పొందేందుకు, మున్సిపల్ కార్యాలయాలకు వెళ్లేందుకు ప్రజలు అదనపు ఖర్చు, సమయాన్ని వెచ్చించాల్సి వస్తోందని అన్నారు.

ఈ సందర్భంగా స్థానికులు డ్రైనేజీ సమస్యలు, వీధి దీపాల నిర్వహణ, చెత్త సేకరణలో నిర్లక్ష్యం, ప్రధాన స్మశానవాటిక అభివృద్ధి, తాగునీటి సరఫరా సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే, అవసరమైన నిధుల కోసం అంచనాలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని, నిర్లక్ష్యం సహించబోమని ఎమ్మెల్యే హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్, బేగంపేట్ మాజీ కార్పొరేటర్ మహేశ్వరి శ్రీహరి, కొత్తటి రాములు, కంచి భిక్షపతి, సుదర్శన్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, స్థానిక నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


# ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై బీఎల్ఏలకు శిక్షణ





**ఆదాబ్ సైబరాబాద్, కూకట్‌పల్లి :** కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ బండి రమేష్ ఆధ్వర్యంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంపై బూత్ లెవల్ ఏజెంట్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కూకట్‌పల్లి వై జంక్షన్‌లోని ఎన్కేఎన్ఆర్ గార్డెన్స్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో బీఎల్ఏలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సతీష్ సావంత్, వజ్రేష్ యాదవ్, మన్నే సతీష్, పొన్నాడ సుబ్రహ్మణ్య ప్రసాద్, సత్యం శ్రీరంగం, తూము వేణు, పటోళ్ళ నాగిరెడ్డి, పుష్పా రెడ్డి తదితరులు హాజరై బీఎల్ఏలకు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, ప్రతి అర్హుడైన ఓటరు పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూడటం, అక్రమాలకు అవకాశం లేకుండా అప్రమత్తంగా వ్యవహరించడం, ఇంటింటికీ వెళ్లి ఓటరు నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపులపై ప్రజలకు అవగాహన కల్పించడం బీఎల్ఏల ప్రధాన బాధ్యత అని అన్నారు. ప్రజాస్వామ్య విలువల పరిరక్షణలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుందని పేర్కొన్న ఆయన, రాహుల్ గాంధీ, అనుముల రేవంత్ రెడ్డి, బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఈ శిక్షణ శిబిరం ద్వారా బీఎల్ఏలు మరింత సమర్థవంతంగా పనిచేసి ప్రతి ఓటరికి న్యాయం జరిగేలా కృషి చేయాలని సూచించారు. రాబోయే కార్పొరేషన్, అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి బీఎల్ఏలు కీలకంగా పనిచేయాలని, ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, మార్కెటింగ్ కమిటీ సభ్యులు, టెంపుల్ కమిటీ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, మైనారిటీ, ఎస్సీ సెల్, బీసీ సెల్, సేవాదళ్ నాయకులు, కార్యకర్తలు మరియు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఈ సీజన్‌లోనూ వ్యాప్తి చెందుతున్న డెంగ్యూ.. ఈ లక్షణాలు కనిపిస్తే జాగ్రత్త..



వర్షాకాలంలోనే ఎక్కువగా కనిపించే డెంగ్యూ ఇప్పుడు వేసవికాలంలోనూ నమోదవుతుండటం ఆందోళన కలిగిస్తోంది. సాధారణంగా డెంగ్యూ అంటే వర్షాలు, నిల్వ నీరు గుర్తుకు వస్తాయి. అయితే మారుతున్న వాతావరణ పరిస్థితులు, తీవ్ర ఉష్ణోగ్రతలు, ఆకస్మిక వర్షాలు, పెరుగుతున్న తేమ కారణంగా డెంగ్యూ వ్యాప్తి కాలం విస్తరిస్తోందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. దీంతో వేసవిలో వచ్చే జ్వరం, శరీర నొప్పులను నిర్లక్ష్యం చేయకుండా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. ఇటీవలి సంవత్సరాల్లో వాతావరణ మార్పుల ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. ఎండలు తీవ్రరూపం దాల్చిన తర్వాత అకస్మాత్తుగా వర్షాలు కురవడం, ఆ తర్వాత తేమ పెరగడం వంటి పరిస్థితులు దోమల పెరుగుదలకు అనుకూల వాతావరణాన్ని సృష్టిస్తున్నాయి. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో చిన్నచిన్న నీటి నిల్వలు డెంగ్యూ వ్యాప్తికి కారణమవుతున్నాయి. ఫలితంగా గతంలో తక్కువ ప్రమాద ప్రాంతాలుగా భావించిన ప్రాంతాల్లో కూడా డెంగ్యూ కేసులు నమోదవుతున్నాయి.

ప్లేట్‌లెట్లు మాత్రమే కాదు..డెంగ్యూ నిర్ధారణ అయినప్పుడు చాలా మంది ముందుగా ప్లేట్‌లెట్‌ల సంఖ్య తగ్గడంపైనే దృష్టి పెడతారు. అయితే వ్యాధి తీవ్రతను నిర్ణయించేది కేవలం ప్లేట్‌లెట్‌ల స్థాయే కాదు. రక్తనాళాల నుంచి ద్రవం లీక్ అవడం, అంతర్గత రక్తస్రావం, అవయవాల పనితీరు దెబ్బతినడం వంటి సమస్యలను తీవ్రమైన డెంగ్యూకు సంకేతాలుగా పరిగణిస్తారు. డెంగ్యూ ప్రమాదకరంగా మారే ముందు కొన్ని హెచ్చరిక సంకేతాలు కనిపిస్తాయి. ముఖ్యంగా జ్వరం తగ్గుతున్న సమయంలో ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి. తీవ్రమైన కడుపు నొప్పి అలాంటి ముఖ్యమైన సంకేతాల్లో ఒకటి. సాధారణ అసౌకర్యం డెంగ్యూలో కనిపించినప్పటికీ, నిరంతరంగా పెరుగుతున్న కడుపు నొప్పి లేదా నీరు, ఆహారం తీసుకోలేని తలెత్తుతాయి.

## యువజన నాయకుడు జన్మదిన శుభాకాంక్షల వెల్లువ

**– శాలువాతో సత్కరించిన కొలన్ హన్మంత్ రెడ్డి**



**అదాబ్ సైబరాబాద్, కుత్బుల్లాపూర్ :** నియోజకవర్గంలోని బహదూర్‌పల్లి యువజన నాయకుడు మైసిగారి సతీష్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా బాచుపల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డిని సతీష్ మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు పొందారు.

ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి సతీష్‌ను శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బహదూర్‌పల్లి మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి తదితరులు పాల్గొని సతీష్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## సీసీ రోడ్ల పనులను పరిశీలించిన కూన శ్రీశైలం గౌడ్





**ఆదాబ్ సైబరాబాద్, కుత్బుల్లాపూర్ :** గాజులరామారం సర్కిల్‌లో ఉన్న శ్రీరామ్ నగర్ కాలనీలో రూ.55 లక్షల వ్యయంతో మంజూరైన ఎనిమిది అంతర్గత సీసీ రోడ్ల పనులను కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ శాసనసభ్యుడు కూన శ్రీశైలం గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కాలనీలో పర్యటిస్తూ అభివృద్ధి పనుల పురోగతిని స్థానిక ప్రజలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు.

గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అంతర్గత రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థల అభివృద్ధిని నిర్లక్ష్యం చేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆయన విమర్శించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు.

కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణానికి కృషి చేసిన కూన శ్రీశైలం గౌడ్‌కు స్థానిక కాలనీవాసులు శాలువాతో సన్మానం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హరీష్, రాకేష్, మధు, అశ్వత్, అనురాధ, సల్మాన్, నాగరాజు, రఫీ, ఇలియాస్, దశరథ్‌తో పాటు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

## నీటి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

## వాటర్ బోర్డు ఎండీకి కొలన్ హన్మంత్ రెడ్డి వినతి





**ఆదాబ్ సైబరాబాద్, హైదరాబాద్ :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో నెలకొన్న తాగునీటి సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు (హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ) మేనేజింగ్ డైరెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.

ప్రగతి నగర్ (సీఎంసీ-276 డివిజన్), జగద్గిరిగుట్టలోని రాజీవ్ గృహకల్ప (రాజీవ్ హిల్స్), గాజులరామారం డివిజన్ పరిధిలోని ఏరో నగర్, మల్లంపేట్‌లోని కెవిఆర్ వ్యాలీ ప్రాంతాల్లో తీవ్ర నీటి కొరత నెలకొన్న విషయాన్ని ఆయన ఎండీ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ, ఆయా ప్రాంతాల్లో తాగునీరు, గృహ అవసరాలకు సరిపడా నీటి సరఫరా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. క్రమరహిత నీటి పంపిణీ, పైప్‌లైన్ లీకేజీలు, అనధికారిక నీటి ట్యాంకర్ల నిర్వహణ వంటి సమస్యలు ప్రజలను మరింత ఇబ్బందులకు గురిచేస్తున్నాయని పేర్కొన్నారు. రాజీవ్ గృహకల్పలో పెరిగిన జనాభాకు అనుగుణంగా నీటి సరఫరాను పెంచడంతో పాటు ఐదు బోర్‌వెల్‌లను ఏర్పాటు చేయాలని, అర్హులైన కుటుంబాలకు వ్యక్తిగత నీటి కనెక్షన్లు మంజూరు చేయాలని కోరారు. చాలా కాలంగా ప్రజలు తాగునీటి కొరతతో ఇబ్బందులు పడుతున్నందున సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రాన్ని స్వీకరించిన వాటర్ బోర్డు ఎండీ సమస్యలను పరిశీలించి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి, త్వరలోనే తగిన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రగతి నగర్ మాజీ కార్పొరేటర్ చిట్ల దివాకర్, కాంగ్రెస్ నాయకులు ఆలేటి శ్రీనివాసరావు, సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, మురళీకృష్ణ, నారాయణరెడ్డి, ప్రశాంత్ రెడ్డి, సురేంద్ర కుమార్, ఆదిరెడ్డి, దాసరి మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ఏసీబీ మరో రైడ్ – బెడ్ కింద భారీగా నోట్ల కట్టలు



**హైదరాబాద్ :** ఇటీవల దూకుడు ప్రదర్శిస్తున్న తెలంగాణ అవినీ తి నిరోధక శాఖ(ఏసీబీ) రాష్ట్రవ్యాప్తంగా లంచాలు తీసుకుంటున్న తిమింగళాలకు ఉచ్చు బిగిస్తోంది. తాజాగా హైదరాబాద్‌లో ల్యాండ్స్ అండ్ సర్వే డిప్యూటీ డైరెక్టర్ సుంకరి నరహరి నివాసంలో సోదాలు చేస్తోంది. ఇప్పటి వరకు రూ.1.10 కోట్ల నగదు, భారీగా బంగారం, వెండి ఆభరణాలను ఏసీబీ అధికారులు గుర్తించారు. పడకగదిలో బెడ్? కింద భారీగా దాచిన నోట్ల కట్టలను చూసి అధికారులే విస్మయం వ్యక్తం చేశారు. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో భాగంగా ఈ తనిఖీలు కొనసాగుతున్నాయి. భారీగా ఆస్తి పత్రాలు స్వాధీనం : ల్యాండ్స్ అండ్ సర్వే డిప్యూటీ డైరెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్న సుంకరి నరహరి ఛత్రినాకలో నివాసం ఉంటు న్నాడు. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఏసీబీ అధికారులు ఉదయం నుంచే దాడులు నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా నారాయణ గూడలోని సర్వే భవన్, సర్వే సెటిల్‌మెంట్ అండ్ ల్యాండ్ రికార్డ్స్ కమిషనర్ కార్యాలయంలో కూడా సోదాలు చేస్తున్నారు. 11 ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు : నరహరి బంధువుల ఇళ్లతో పాటు 11 ప్రాంతాల్లో ఏకకాలంలో ఏసీబీ రైడ్స్ కొనసాగుతున్నాయి. నగదు, బంగారు ఆభరణాలు, రెవెన్యూ రికార్డులను అధికారులను పరిశీలిస్తున్నారు. రూ.1.10 కోట్ల నగదు, భారీగా బంగారం, వెండి ఆభరణాలను గుర్తించారు. నరహరి సోదరుడుకి సంబంధించిన ఇళ్లల్లో భారీగా ఆస్తిపత్రాలను ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఖరీదైన ఓపెన్ ప్లాట్లు, భారీగా వ్యవసాయ భూములు : హైదరాబాద్‌లోని అత్తాపూర్, మియాపూర్, గచ్చిబౌలిలో ఫ్లాట్స్ ఉన్నాయని, గచ్చిబౌలిలోవి అత్యంత ఖరీదైన విగా ఏసీబీ గుర్తించింది. హైదరాబాద్ లోని పలు ప్రాంతాల్లో ఓపెన్ ప్లాట్లను కూడా గుర్తించారు. రంగారెడ్డి జిల్లాలో భారీగా వ్యవసాయ భూములను నరహరి కొనుగోలు చేసినట్లు గుర్తించారు. ఇఎగుర్తించారు. రంగారెడ్డి జిల్లాలో భారీగా కాకుండా రెండు బ్యాంకు లాకర్లు, చెక్?బుక్?లను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అవినీతి నిరోధక శాఖ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలోని ప్రత్యేక బృందాలు ముమ్మరంగా సోదాలు చేపట్టాయి. దీనిపై ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ సోదాలు పూర్తయిన తర్వాత వివరాలను వెల్లడించి పోలీసులు నరహరిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపే అవకాశం ఉందని సమాచారం.

## పలు ప్రాంతాల్లో ఏకకాలంలో దాడులు.. ఈగల్ ఫోర్స్ అదుపులో 19 మంది



**హైదరాబాద్, జూన్16:** తెలంగాణలోని వివిధ కమిషనరేట్ల పరిధిలో గంజాయి, డ్రగ్స్ వినియోగంపై భారీగా ఫిర్యాదులు అందుతున్నాయి. ఈ నేపథ్యంలో మంగళవారం ఈగల్ ఫోర్స్ పలు ప్రాంతాల్లో ఏకకాలంలో దాడులు నిర్వహించింది. ఈ సందర్భంగా 19 మందిని ఈగల్ ఫోర్స్ అదుపులోకి తీసుకుంది. వారికి వైద్య పరీక్షలు నిర్వహించగా.. 14 మందికి గంజాయి పాజిటివ్, మరో వ్యక్తికి గంజాయితోపాటు డ్రగ్స్ పాజిటివ్ వచ్చింది. పట్టుబడిన వారందరూ డ్రగ్స్ వినియోగించినట్లు విచారణలో అంగీకరించారని ఈగల్ ఫోర్స్ వెల్లడించింది. వీరందరిని డీ అడిక్షన్ సెంటర్లకు తరలించామని పేర్కొంది. వీరి తల్లిదండ్రులకు సమాచారం అందించామని తెలిపింది. హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి, ఫ్యూచర్ సిటీ కమిషనరేట్లతో పాటు మహబూబ్‌నగర్, నిజామాబాద్ జిల్లాల్లో ఈగల్ ఫోర్స్ ఈ దాడులు చేసింది. ఈగల్ పోర్స్15 బృందాలను ఏర్పాటు చేసి వారి సమన్వయంతో ఈ ఆపరేషన్ నిర్వహించారు. విచారణలో గంజాయి, డ్రగ్స్ తీసుకున్న వారి నుంచి ఈగల్ ఫోర్స్ పలు కీలక విషయాలు రాబట్టింది. గోవాలోని వగటోర్ బీచ్ ప్రాంతాన్ని ఒక ముఠా కేంద్రంగా తీసుకుని కొకైన్, ఎండీఎంఏ, ఎల్ఎస్‌డీ, హ్యాష్ ఆయిల్ సరఫరా చేస్తున్నట్లు గుర్తించింది. వాటిని బెంగళూరు, గోవా నుంచి హైదరాబాద్‌కు రవాణా చేస్తున్నట్లు కనుక్కొంది. సినీ పరిశ్రమలోని పలువురికి వీటిని విక్రయించినట్లు దర్యాప్తులో వెల్లడైంది. సాంకేతిక విశ్లేషణ ద్వారా మొత్తం 44 మంది వినియోగదారులను ఈగల్ ఫోర్స్ గుర్తించింది. డ్రగ్స్ వినియోగదారులు హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్, కర్ణాటకతోపాటు గోవాలో ఉన్నట్లు విచారణలో బహిర్గతమైందని ఈగల్ టీం తెలిపింది. డ్రగ్స్ కొనుగోలు కోసం వినియోగదారులు చక్రపాణి, హర్షిత్ రెడ్డిల ఖాతాలకు రూ.3.13 లక్షలకుపైగా నగదు బదిలీ అయినట్లు గుర్తించింది. 2019లో వీరిద్దరు ఎన్‌డీపీఎస్ కేసులో అరెస్టయినట్లు ఈగల్ టీం వెల్లడించింది.

## హైదరాబాద్‌లో భారీ అగ్నిప్రమాదం



**హైదరాబాద్, జూన్ 16 :** హైదరాబాద్‌లోని మూసాపేట్ గూడ్స్ షెడ్ ప్రాంతంలో (మంగళవారం) భారీ అగ్ని ప్రమాదం జరిగింది. ఎలక్ట్రానిక్ వాహనాలు నిల్వ చేసే గోదాంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. గోదాం మొత్తం దట్టమైన పొగతో కమ్ముకుపోగా, మంటలు భారీగా ఎగసిపడుతున్నాయి. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక శాఖ అధికారులు, పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. తీసుకురావడానికి ఫైర్ సిబ్బంది ప్రయత్నించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ గోదాంలో ఎలక్ట్రానిక్ వాహనాలు నిల్వ ఉండటంతో మంటలు వేగంగా వ్యాపించాయి. ఈ ప్రమాదానికి గల కారణాలపై అధికారులు ఆరా తీస్తున్నారు. అదుపులోకి మంటలు..కాసేపటి తర్వాత మంటలు పూర్తిగా అదుపులోకి వచ్చాయి. ఈ ప్రమాదంలో 60 ద్విచక్రవాహనాలు దగ్ధమయ్యాయి. ఈ ఘటన జరిగిన సమయంలో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. అయితే 8 నెలల నుంచి ఈ సర్వీస్ సెంటర్ గోదామును యాజమాన్యం మూసివేసింది.

## నిరంజన్ కోరిక తీర్చనున్న పవన్ కల్యాణ్ జనసేనాని వరంగల్ పర్యటన



**వరంగల్:** అభిమాని కోరిక తీర్చేందుకు జనసేన అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వరంగల్ వస్తున్నారు. హనుమకొండలో ప్రాణాంతక వ్యాధితో బాధపడుతున్న నిరంజన్? అనే పిల్లాడిని జనసేనాని పరామర్శించనున్నారు. పవన్‌కల్యాణ్‌ను చూడాలనే తన చివరి కోరిక మేరకు అతని ఇంటికి వెళ్లనున్నారు. అనంతరం భద్రకాళి అమ్మవారిని దర్శించుకోనున్నారు.సీఎం రేవంత్ రెడ్డి, పవన్ కల్యాణ్ దగ్గరికి వెళ్లాలనుకుంటున్నా. నాకు ఆరోగ్యం సహకరించడం లేదు. నా హెల్త్ కోసం, అలాగే మాకు ఇల్లు కోసం సాయం చేయమని అడుగుతాను – నిరంజన్, హనుమకొండఅసలు ఎవరీ నిరంజన్ : హనుమకొండకు చెందిన నిరంజన్ (16) ఎనిమిది సంవత్సరాల క్రితం వరకు సాధారణ బాలుడిలాగే ఉండేవాడు. అయితే, అతడికి డీఎండీ (డుషెన్ మస్కులర్ డిస్ట్రోఫీ) అనే ప్రాణాంతక జన్యు వ్యాధి సోకినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ వ్యాధి కారణంగా బాలుడిలో ఎదుగుదల పూర్తిగా లోపించింది. కండరాలు క్షీణించిపోవడంతో, కనీసం కాస్త గట్టిగా పట్టుకుంటేనే భరించలేని నొప్పితో నిరంజన్ విలవిలలాడిపోతున్నాడు. కుమారుడు పడుతున్న నరకయాతనను చూసి ఆ తల్లిదండ్రులు కన్నీరుమున్నీరవుతున్నారు. ప్రభుత్వ సాయం కోసం చూస్తున్న తల్లిదండ్రులు : ఆర్థిక ఇబ్బందుల్లోనూ అపురూపమైన ప్రేమను నిరంజన్‌పై తన కుటుంబం కురిపిస్తుంది. కుమారుడి వైద్య ఖర్చులు ఒకవైపు, నిత్యం చూసుకోవాల్సిన అవసరాలు మరోవైపు వారిని కుంగదీస్తున్నాయి. అయినప్పటికీ, ఆ తల్లిదండ్రులు ధైర్యం కోల్పోలేదు. ఆర్థిక నిస్సహాయ స్థితిలో ఉన్నా, తమ 16 ఏళ్ల కుమారుడిని ఒక చంటిబిడ్డలాగా కంటికి రెప్పలా కాపాడు కుంటూ వస్తున్నారు. ప్రస్తుతం వారు వైద్య ఖర్చుల భారాన్ని మోయలేక, ప్రభుత్వం, దాతల సాయం కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు. రేవంత్ రెడ్డి, పవన్ కల్యాణ్‌ను కలవాలనుంది : ఇటీవల టీవీలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్న ఫుట్‌బాల్ మ్యాచ్‌ను చూసిన నిరంజన్ ఎంతో ఉద్వేగానికి లోనయ్యాడు. కదలలేని స్థితిలో ఉన్నప్పటికీ, తనకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, అలాగే ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను కలవాలని ఉందని తన మనసులోని కోరికను బయటపెట్టాడు. తన ఆరాధ్య నాయకులను ఒక్కసారైనా కలిసి మాట్లాడితే, తన బాధలు మర్చిపోతానని ఆ బాలుడు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాడు. నిరంజన్ కోసం వరంగల్‌కు పవన్ : నిరంజన్ కోరికను జనసేన నేతలు, పవన్ అభిమానులు ఆయనకు వివరించారు. ఈ విజ్ఞప్తిని మన్నించిన పవన్ కల్యాణ్ రేపు హనుమకొండ వచ్చి నిరంజన్‌ను పరామర్శిం చనున్నారు. ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎంగా ఎన్నికైన తరువాత పవన్ కల్యాణ్ వరంగల్ రావడం ఇదే తొలిసారి. జనసేనాని టూర్ నేపథ్యంలో ఆ పార్టీ నేతులు, కార్యకర్తలు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. అటు పోలీస్ శాఖ కూడా అప్రమత్తమైంది. పర్యటనలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోనుంది.

## రాష్ట్రంలో ఈనెల 25 నుంచి ప్రారంభంకానున్న ప్రత్యేక సమగ్ర సవరణ



**హైదరాబాద్ :** రాష్ట్రంలో ఈనెల 25 నుంచి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)ను చేపట్ట నుంది. దీనికి సంబంధించి ఇప్పటికే అన్నీ ఏర్పాట్లు అయ్యాయి. కానీ దీనిపై ఓటర్లలో పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి. సర్‌పై రాజకీయ పార్టీల నుంచి కూడా కొన్ని విజ్ఞప్తులు వస్తున్నాయి. ఈ క్రమంలో ఓటర్లు తరచూ అడుగుతున్న ప్రశ్నలకు సర్ అధికారులు సమాధానమిచ్చారు. దీనికి సంబంధించి సోమవారం ఓ ప్రకటనను విడుదల చేశారు. ఓటర్ల ప్రశ్నలకు కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు ఇచ్చిన సమాధానలు ఇవే.ఎస్ఐఆర్ అంటే ఏంటి : ఓటర్లు వలస వెళ్లడం లేదా మృతి చెందటం అలాగే మరో చిరునామాకు మారడం వంటి వాటిపై సమగ్ర సర్వే జరుపుతారు. ఆ తర్వాత అర్హులైన వారిని మాత్రమే ఉంచి, అనర్హులను తొలగిస్తారు. దీనినే సర్? ప్రక్రియ అంటారు. మరి దీనిని ఈసారి ఏ పద్ధతిలో నిర్వహిస్తున్నారనే దానిపై అధికారులు మరింత స్పష్టంగా వివరించారు.ఎన్యూమరేషన్ పత్రాల పంపిణీ కార్యక్రమం : ఈసారి సర్ ప్రక్రియలో ఈ ఎన్యూమరేషన్? పత్రాలే ముఖ్యమైనవి. దీని ద్వారానే అధికారులు వివరాలను పరిగణనలోకి తీసుకుంటారు. అందుకోసం బీఎల్?వోలు ప్రతి ఇంటికి మూడు సార్లు వస్తారు. ఓటరుకు రెండు ఎన్యూమరేషన్? పత్రాలను అందించి వాటిని ఎలా నింపాలో కూడా తెలియజేస్తారు. వాటిని నింపాక ఒకటి బీఎల్‌వో తీసుకుంటారు. మరొకటి రశీదుగా ఇస్తారు. ఈ ప్రక్రియను ఆన్‌లైన్‌లో కూడా చేయొచ్చని అధికారులు తెలిపారు. ఎన్నికల సంఘం అధికారిక వెబ్‌సైట్‌లోకి వెళ్లి ఎన్యూమరేషన్ పత్రాన్ని నింపొచ్చు. సమస్యలకు పరిష్కారం ఈ వెబ్‌సైట్‌లో : ఒకవేళ బీఎల్‌వో ఇంటికి రాకపోయినా, ఎన్యూమరేషన్ పత్రాన్ని అందించకపోయినా ఓటర్లు వెంటనే నంబరు ఉంటుంది. ఫోన్ చేసి సంప్రదించవచ్చు. కేంద్ర ఎన్నికల సంఘం వెబ్‌సైట్, ఈసీఐనెట్ యాప్(బుక్ ఏ కాల్ విత్ బీఎల్‌వో) ద్వారానూ సంప్రదిం చవచ్చు. బీఎల్‌వో ఇంటికి వచ్చినప్పుడు ఓటరు లేకపోతే కుటుంబంలో మేజర్ అయిన సభ్యుడికి పత్రాన్ని ఇచ్చి వివరాలను తీసుకుంటారు. అలాగే కుటుంబంలోని ఓ ఓటరు ఇతర ప్రాంతాల్లో పని చేస్తుంటే అతని పత్రాన్ని కుటుంబ పెద్దకు అందించి నమోదు చేసుకుంటారు. పత్రాన్ని పూరించటంలో ఇబ్బందులు ఎదురైతే : ఎన్యూమరేషన్ పత్రంలో ఏవైనా సవరణలు కావాలంటే కొత్త ఫారాన్ని అందించే నిబంధన లేదు. అందుకే బీఎల్?వోలు మొదటిసారి పత్రం ఇచ్చినప్పుడే ఏ విధంగా పూరించాలో స్పష్టంగా చెప్తారు. మళ్లీ సందేహాలు ఉన్నా రెండోసారి వివరిస్తారు. అయినా తప్పులు జరిగితే ఆ పత్రంలోనే సవరించి మరోసారి వివరాలను స్పష్టంగా నమోదు చేయవచ్చు. ఎస్ఐఆర్–2002 ఓటర్ల జాబితాలో పేరు : ఎస్ఐఆర్–2002 ఓటర్ల జాబితాలో మీ పేరు ఉందా లేదా అని కనుక్కోవడానికి ఈ కింది విధంగా చేయాలి. ముందు కేంద్ర ఎన్నికల సంఘానికి సంబంధించిన పోర్టల్‌లోకి వెళ్లాలి. ఆ తర్వాత సెర్చ్ బై ఎలక్టర్స్ డీటెయిల్స్' ఆప్షన్ క్లిక్? చేయాలి. అక్కడ పార్టీలవారీగా ఓటర్ల జాబితా సమాచారం పీడీఎఫ్ రూపంలోనూ అందుబాటులో ఉంటుంది. అలా వివరాలను తెలుసుకోవచ్చు. 2024 పార్లమెంటరీ ఎన్నికలలో ఓటు వేసిన వ్యక్తి పేరు సర్ 2002 ఓటర్ల జాబితాలో లేకపోతే ఏమి చేయాలి : సర్ 2002 జాబితాలో పేరు లేదంటే, ఆ సమయంలో వారు ఓటరుగా నమోదు కాలేదని అర్థం. అటువంటి సందర్భాలలో, వారి తల్లిదండ్రులు/తాతనానమ్మల ఓటింగ్ వివరాలను సేకరించి, గణన ఫారంలోని సంబంధిత కాలమ్‌లో నింపవచ్చు. ఇందుకోసం, బూత్ స్థాయి అధికారి సహాయం తీసుకోవచ్చు.

## తెలంగాణలో ఆర్టీవో అధికారుల తనిఖీలు.. స్కూల్, కాలేజ్ బస్సులపై ఫోకస్



**హైదరాబాద్, జూన్ 16:** వేసవి సెలవుల అనంతరం తెలంగాణ వ్యాప్తంగా స్కూళ్లు, కాలేజీలు తెరుచుకున్నాయి. కొందరు విద్యార్థులు బస్సుల్లో స్కూళ్లు, కాలేజీలకు వెళ్తుంటారు. ఈ క్రమంలో ఆయా బస్సుల ఫిట్‌నెస్‌పై ఆర్టీవో అధికారులు దృష్టిసారించారు. (మంగళవారం) లంగర్ హౌస్ టిప్పుఖాన్ పూల్ వద్ద అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. స్కూల్, కాలేజ్ బస్సులను రంగారెడ్డి ఆర్టీవో బృందాలు క్షుణ్ణంగా పరిశీలించాయి. బస్సుల్లో ఫిట్‌నెస్ సర్టిఫికెట్, ఫైర్ సేఫ్టీ, ఫస్ట్ ఎయిడ్ బాక్సులపై అధికారులు ఆరా తీశారు. డ్రైవర్ల లైసెన్సులను మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు స్వయంగా పరిశీలించారు. 60 ఏళ్లు దాటిన డ్రైవర్లతో బస్సులు నడపించవద్దని విద్యాసం స్థలకు ఆర్టీవో ఆదేశాలు జారీ చేసింది. ఈరోజు ఉదయం 3 బృందాలతో ముమ్మరంగా తనిఖీలు చేశారు. సుమారు 60 బస్సులను తనిఖీ చేయగా. నిబంధనలు పాటించని 6 బస్సులపై చలాన్లు విధించారు. విద్యార్థుల భద్రతే ముఖ్యమని.. మరో వారం రోజుల పాటు తనిఖీలు కొనసాగుతాయని అవినాష్ చౌహాన్ స్పష్టం చేశారు.

## మిర్యాలగూడలో బైక్ దొంగలు ముగ్గురు అరెస్ట్



**హైదరాబాద్, జూన్ 16:** భారీ అక్రమ ఆస్తుల ఆరోపణల నేపథ్యంలో ల్యాండ్ అండ్ సర్వే మల్టీ జోన్ 2 డిప్యూటీ డైరెక్టర్ నరహరి నివాసంలో తనిఖీలు నిర్వహిస్తున్నామని ఏసీబీ డీఎస్పీ శ్రీధర్ వెల్లడించారు. మంగళవారం ఉదయం నుంచి చేపట్టిన ఈ సోదాల్లో కోటి నలభై లక్షల రూపాయిలు గుర్తించినట్లు తెలిపారు. అలాగే కేజీ బంగారాన్ని గుర్తించామన్నారు. ఇంత భారీ మొత్తంలో నగదు ఎందుకు ఉందనే అంశంపై నరహరిని ప్రశ్నిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. నరహరి నివాసంలో బ్యాంక్ డిపాజిట్లు (ఎఫ్‌డీ)లు కూడా దాదాపు రూ. కోటి వరకు ఉన్నాయని డీఎస్పీ శ్రీధర్ వివరించారు. నరహరి పేరు మీద రెండు బ్యాంక్ లాకర్లు కూడా గుర్తించామన్నారు. వీటిని తనిఖీ చేసేందుకు అనుమతి కోసం బ్యాంకుకు లేఖ రాశామన్నారు. రెండు మూడు రోజుల్లో ఆ లాకర్లు ఓపెన్ చేస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం నరహరి నివాసంలో ఇప్పటి వరకు గుర్తించిన ఆస్తుల విలువ రూ. 5 కోట్లు ఉంటుందని పేర్కొన్నారు. బహిరంగ మార్కెట్లో ఈ ఆస్తులు విలువ రూ.100 కోట్లకు పైనే ఉంటుందని ఆయన వివరించారు. నరహరి నివాసంతోపాటు అతడి బంధువులు, కుటుంబ సభ్యుల ఇళ్లలో సోదాలు ఇంకా కొనసాగుతున్నాయని ఏసీబీ డీఎస్పీ చెప్పారు. సర్వే భవన్‌లోని నరహరి కార్యాలయంలో సోదాలు చేస్తున్నామన్నారు. రియల్ ఎస్టేట్ సంస్థల్లో పెట్టుబడులు పెట్టారా? లేదా? అనే విషయంపై నరహరిని విచారిస్తున్నామని తెలిపారు. ఈ రోజు సాయంత్రం సోదాలు పూర్తయిన తర్వాత నరహరిని అరెస్టు చేస్తామని ఏసీబీ డీఎస్పీ శ్రీధర్ వెల్లడించారు.


## 'కాంగ్రెస్ ప్రభుత్వంలో స్కీమ్‌లుండవు.. ఓన్లీ స్కామ్‌లే



**దేవరకొండ, జూన్ 16 :** కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజల ప్రయోజనార్థం అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఉండవని, కేవలం స్వప్రయోజనం లక్ష్యంగా దోచుకోవడాన్నే పథకంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పెట్టుకున్నట్లు మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న పాలనను చూస్తుంటేనే తెలుస్తోందన్నారు. మంగళవారం దేవరకొండ పట్టణంలోని సాయి శివ ఫంక్షన్ హాల్‌లో ఎస్.ఐ.ఆర్‌పై బీఎల్ఏల శిక్షణ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌తో కలిసి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ ఒక్కటేనన్నారు. సర్ అనే కార్యక్రమంతో ఓట్లను తొలగించే కార్యక్రమం కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వం చేపడుతుందని విమర్శించారు. పశ్చిమబెంగాల్, బీహార్‌లో అలాగే జరిగిందని, దీంతో అక్కడ భారీ ఎత్తున ఓట్లను అక్రమంగా తొలగించారని ఆరోపించారు. అదే త్వరలో తెలంగాణ రాష్ట్రంలో సర్ అనే కార్యక్రమంలో ఓట్లను అక్రమంగా తొలగించే విధంగా చేస్తున్నారని అలా జరగకుండా ఉండేందుకు గ్రామాల్లో బీఎల్ఏలు ప్రతిరోజు ఓటర్లను పరిశీలించి చర్యలు తీసుకోవాలన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా దోచుకుంటుందని హైడ్రా పేరుతో ఎన్నో ఇండ్లను కుల్చినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ కేసీఆర్ సీఎం కావాలని తెలంగాణ ప్రజలు కోరుకుం టున్నారన్నారు. ప్రతి ఒక బీఆర్ఎస్ కార్యకర్త సైనికుడి వలె పనిచేసి మళ్లీ బీఆర్ఎస్‌ను అధికారంలోకి తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావడం ఖాయంఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. లంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ ఒకటేనని, దీన్ని తెలంగాణ ప్రజలు గమనించాలని కోరారు. కేంద్రం నుండి నిధులు తీసుకురాని సీఎం రేవంత్ రెడ్డి దద్దమ్మ అన్నారు. పొద్దున్నే లేస్తే కేసీఆర్‌ను తిట్టడమే తప్ప వేరే పని లేదన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. మనమంతా కేసీఆర్ తయారు చేసిన సైనికులం కాబట్టి వచ్చే ఎన్నికల్లో సైనికుల వలె తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారన్నారు. పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్, చింతల వెంకటేశ్ రెడ్డి, బిల్య నాయక్, కిషన్ నాయక్, రమేశ్ నాయక్, సర్వయ్య, టీవీఎన్ రెడ్డి, రవి కుమార్, ఆంజనేయులు, శంకర్ నాయక్, శ్రీనివాస్ గౌడ్, వెంకట్ రెడ్డి, వల్లభ్ రెడ్డి, వెంకటేశ్ రావు, రూప్లా నాయక్, మధు, మురళి, అంజి గౌడ్, రవి, శివ, చిరంజీవి, గోపాల్, మోహన్, నాయక్, రాజు పాల్గొన్నారు.

# సీబీఎన్ఏ361 డిగ్రీస్ పాలీమ్యాథ్ పుస్తకం ఆవిష్కరించిన చంద్రబాబు

సీబీఎన్ఏ361 డిగ్రీస్ పాలీమ్యాథ్ పుస్తకాన్ని సీఎం చంద్రబాబు సింగపూర్‌లో ఆవిష్కరించారు. పుస్తకం తొలి ప్రతులను సింగపూర్‌లోని భారత హైకమిషనర్ శిల్పక్ అంబులే, మంత్రి నారాయణ, కాకతీయ కల్చరల్ అసోసియేషన్ ప్రతినిధులకు అందించారు. ఈ పుస్తకాన్ని రేపటికోసం దినపత్రిక చీఫ్ ఎడిటర్ శాఖమూరు శ్రీనివాస ప్రసాద్ రచించారు. విశ్రాంత అధికారి కేవీ సత్యనారాయణ ఆంగ్లంలో అనువదించారు.దార్శనిక నేతగా సీఎం చంద్రబాబు వివిధ సందర్భాల్లో తీసుకున్న నిర్ణయాలను విశ్లేషిస్తూ ఈ పుస్తకాన్ని రచించారు. ప్రపంచంలో అత్యుత్తమ పాలకులుగా గుర్తింపు ఉన్న సింగపూర్, న్యూజిల్యాండ్ మాజీ ప్రధానులు లీ క్వాన్ యూ, జేసిందా ఆర్నాడ్ లాంటి దిగ్గజ నేతల తరహాలోనే చంద్రబాబు నిర్ణయాలు తీసుకొంటున్నారని రచయిత



శ్రీనివాస ప్రసాద్ వివరించారు.ఏపీ అభివృద్ధికి విజన్‌ల రూప కల్పనతో పాటు, రాజధాని అమరావతి నిర్మా ణంలో తీసుకుంటోన్న శ్రద్ధ దీనికి ఉదాహరణ అని తెలిపారు. సింగపూర్ ప్రభుత్వ గుర్తింపు పొందిన కాకతీయ కల్చరల్ అసోసియేషన్ చంద్రబాబును గ్లోబల్ పాలీవ్యాథ్ అవార్డుతో సత్కరించింది. సింగపూర్ రూపకర్త లీ క్వాన్ యూ శతజయంతిని పురస్కరించుకుని విడుదల చేసిన వెండి నాణేన్ని సీఎం చంద్రబాబుకు అసోసియేషన్ ప్రతినిధులు బహూకరించారు. త్వరలోనే ఈ పుస్తకం తెలుగు, హిందీ సహా వివిధ భారతీయ భాషల్లో విడుదల చేయనున్నట్టు అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. ఈ పుస్తకంలో పొందుపరచిన అంశాలు రాజకీయ పరిశోధకులు,నాయకత్వ లక్షణాలపై అధ్యయనం చేస్తున్న వారికి, మేనేజ్మెంట్ విద్య అభ్యసించే వారికి ఉపయుక్తంగా ఉందని నిర్వాహకులు వివరించారు. కాకతీయ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సింగపూర్‌లోని తెలుగు ప్రముఖులు పాల్గొన్నారు.

## ఏపీలో నేరాల సంఖ్య 14.1 శాతం తగ్గింది

**అమరావతి, జూన్ 16:** రాష్ట్రానికి పెట్టుబడులు రావాలంటే శాంతిభద్రతలపై ఆధారపడి ఉంటుందని హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రానికి పెట్టుబడులు, పరిశ్రమల రాకే తమ పనితీరుకు అద్దం పడుతోందని తెలిపారు. ఏపీలో క్రైం రేటు 14.1 శాతం మేర తగ్గిందని, మొత్తంగా చూసుకుంటే 34,041 కేసులు తగ్గాయన్నారు. సీసీటీవీ కెమెరాలు, డ్రోన్ టెక్నాలజీని ఉపయోగించి చేస్తున్న పోలీసింగ్.. క్రైం రేటు తగ్గడానికి కారణమని చెప్పుకొచ్చారు. తాము అధికారంలోకి వచ్చాక సీసీటీవీ కెమెరాలపై ప్రత్యేక దృష్టి సారించామని, ప్రజల భాగస్వామ్యాన్ని కూడా తీసుకున్నామన్నారు. నేరం జరిగాక 24 గంటల్లో నిందితుడిని పట్టుకోడానికి సీసీటీవీలు ఉపయోగపడుతున్నాయని తెలిపారు. అన్ని గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటే లక్ష్యమన్నారు. లక్ష సీసీ కెమెరాలు పెట్టాలని టార్గెట్‌గా పెట్టుకున్నామని.. ఇప్పటికే 70 శాతం సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామని వెల్లడించారు.గత ప్రభుత్వంలో దిశ పేరుతో అమలు చేయలేని చట్టాన్ని తెచ్చారని హోం మంత్రి విమర్శించారు. మహిళల రక్షణకు అత్యంత



ప్రాధాన్యం ఇస్తున్నామని స్పష్టం చేశారు. మహిళల రక్షణ కోసం ఐజీ స్థాయి అధికారిని నియమించి శక్తి యాప్‌ను ఏర్పాటు చేశామన్నారు. శక్తి యాప్‌ను కోటి 50 లక్షల మంది డౌన్లోడ్ చేయడంతో పాటు వాట్సాప్ నెంబర్‌ను కూడా అందించామన్నారు. ఇప్పటి వరకూ తప్పిపోయిన 8,356 మందిని గుర్తించి వారి ఇళ్లకు పంపించామని అనిత తెలిపారు. చిన్నారులపై జరుగుతున్న అఘాయిత్యాలపై సీరియస్ యాక్షన్ తీసుకున్నామన్నారు. కొందరు ప్రభుత్వం తీసుకునే చర్యలకు భయపడి వారికి వారే శిక్షించుకున్న సంఘటనలను చూశామన్నారు. నేరం చేసిన వ్యక్తికి శిక్ష పడాలంటే ఫోరెన్సిక్ నుంచి డిపార్ట్‌మెంట్ మొత్తం బాగా పనిచేయాలని సూచించారు.

## ప్రముఖ యువ గాయని శ్రీ లలితకు కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి అభినందనలు

**విజయవాడ, జూన్ 16:** విజయవాడలో వివిధ కార్యక్రమాలలో కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ యువ గాయని శ్రీ లలిత నివాసానికి కేంద్ర మంత్రి విచ్చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని 12 ఏళ్ల సుపరిపాలన, సాధించిన విజయాలపై రూపొందించిన ప్రత్యేక పుస్తకాన్ని శ్రీ లలితకు అందజేశారు. కర్ణాటక, హిందుస్తానీ సంగీత శైలులు రెండింటిలోనూ రాణిస్తున్న శ్రీ లలితను ప్రహ్లాద్ జోషి అభినందించారు. అనంతరం కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. రెండు విభిన్న సంగీత ప్రక్రియలను నేర్చుకోవడం ఎంతో కష్టతరమన్నారు.గతంలో ప్రధాని మోదీ స్వయంగా శ్రీ లలిత ప్రతిభను సామాజిక మాధ్యమాల ద్వారా ప్రశంసించారని తెలిపారు. కర్ణాటకలో ధార్వాడ్.. హిందుస్తానీ సంగీతానికి ఎందరో మహానుభావులను అందించిందన్నారు. దేశవ్యాప్తంగా ప్రధాని మోదీ సాధించిన అద్భుత ప్రగతిని, ప్రపంచ సంక్షోభాల సమయంలోనూ దేశాన్ని సమర్థవంతంగా నడిపించిన తీరు గురించి అందరూ తెలుసుకోవాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి, ఇక్కడి రాజధానికి కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం



అందిస్తుందని ప్రహ్లాద్ జోషి స్పష్టం చేశారు. దుర్గమ్మకు ప్రహ్లాద్ జోషి ప్రత్యేక పూజలుఇంద్రకీలాద్రిపై వెలసిన కనకదుర్గమ్మకు కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి ప్రత్యేక పూజలు చేశారు. ఈరోజు(మంగళవారం) ఇంద్రకీలాద్రి చేరుకున్న కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌కు ఆలయ మర్యాదలతో ఆలయ అర్చకులు, దుర్గగుడి పాలకమండలి ఛైర్మన్ రాధాకృష్ణ, ఈవో శీనానాయక్ స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకుని, వేద పండితుల చేత వేద ఆశీర్వచనం పొందారు. అనంతరం కేంద్ర మంత్రికి అమ్మవారి లడ్డూ ప్రసాదాన్ని, చిత్రపటాన్ని ఆలయ అధికారులు అందజేశారు.

## అకారణంగా ఓటర్లను తొలగించే ప్రసక్తే లేదు: ఎన్నికల ప్రధాన అధికారి వివేక్ యాదవ్ వెల్లడి

ఏపీలో డ్రాఫ్ట్ ఓటరు జాబితా జూలై 21న ప్రచురణ జరుగనుందని ఎన్నికల ప్రధాన అధికారి వివేక్ యాదవ్ స్పష్టం చేశారు. డ్రాఫ్ట్ జాబితాపై నెల రోజుల పాటు అభ్యంతరాల స్వీకరణ ఉంటుందన్నారు. బీఎల్‌ఓలు, ఈఆర్‌ఓలు, కలెక్టర్లకు సర్ పై ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు.రాష్ట్రేతర ప్రాంత ఓటర్లకు ఆన్‌లైన్ సదుపాయం: అదే విధంగా రాజకీయ పార్టీల బూత్ స్థాయి ఏజెంట్లకూ శిక్షణ ఇవ్వనున్నట్లు వివరించారు. ఈసీఐనెట్ యాప్‌లో కాల్ యువర్ బీఎల్ఓ సౌకర్యం వినియోగించుకోవాలని సూచించారు. దీనికి సంబంధించి 48 గంటల్లో ఓటర్లకు బీఎల్ఓ నుంచి స్పందన వస్తుందని వివేక్ యాదవ్ తెలిపారు. రాష్ట్రం వెలుపల ఉన్నవారికి ఆన్‌లైన్‌లో ఫారం సమర్పణ అవకాశం కల్పించనున్నట్లు వెల్లడించారు. విదేశాల్లో ఉన్న ఓటర్లు కూడా ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేయవచ్చునని వివరించారు. ద్వారా ఎన్యూమరేషన్ ఫారం సమర్పణ చేయవచ్చునని తెలిపారు. మ్యాపింగ్ ప్రక్రియ



76 శాతం పూర్తయిందన్నారు. మ్యాపింగ్‌ను 95 శాతానికి పైగా పూర్తి చేయడమే లక్ష్యమన్నారు.మార్గదర్శకాల ప్రకారమే ప్రక్రియ: ఇంట్లో లేని ఓటర్ల తరఫున బంధువులు ఫారం ఇవ్వవచ్చని స్పష్టం చేశారు. నిజమైన ఓటర్ల పేర్లు తొలగించబోమని వెల్లడించారు. ఏఎస్‌డీడీ (గైర్హాజరు, మారిన వారు, డూప్లికేట్, మరణించిన వారు) ఓట్లపై మాత్రమే చర్యలు ఉంటాయని చెప్పారు. పత్రాలు స్వీకరించవద్దన్న ఆదేశాలు లేవన్నారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారమే ప్రక్రియ కొనసాగుతుందని వివరించారు. ఓటర్లు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎన్నికల ప్రధాన అధికారి హామీ ఇచ్చారు. ప్రతి అర్హ ఓటరు పేరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు."ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర విచారణలో భాగంగా బూత్ స్థాయి ఏజెంట్లకూ శిక్షణ ఇవ్వనున్నాం. ఈసీఐనెట్ యాప్‌లో కాల్ యువర్ బీఎల్ఓ సౌకర్యం వినియోగించుకోవాలి. దీనికి సంబంధించి 48 గంటల్లో ఓటర్లకు బీఎల్ఓ నుంచి స్పందన వస్తుంది. సమగ్ర విచారణలో భాగంగా బూత్ స్థాయి రాష్ట్రం వెలుపల ఉన్నవారికి ఆన్‌లైన్‌లో ఫారం సమర్పణ అవకాశం కల్పించాం. విదేశాల్లో ఉన్న ఓటర్లు కూడా ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేయొచ్చు. ఇంట్లో లేని ఓటర్ల తరఫున బంధువులు ఫారం ఇవ్వవచ్చు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారమే ప్రక్రియ కొనసాగుతుంది. అర్హుడైన ప్రతి ఓటరు పేరును జాబితాలో ఉండేలా చర్యలు తీసుకుంటున్నాం"

## కృష్ణా నదీ తీరాన 'యోగాంధ్ర'.. పాల్గొన్న మీడియా ప్రతినిధులు, విద్యార్థులు


**విజయవాడ, జూన్ 16:** రాష్ట్ర వ్యాప్తంగా యోగాంధ్ర వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు అంతా కలిసి యోగాసనాలు వేస్తున్నారు. (మంగళవారం) ఉదయం కలెక్టర్ లక్ష్మీశ ఆధ్వర్యంలో బరమ్ పార్కులోని కృష్ణా నదీ తీరాన యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా ప్రతినిధులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. 'హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్' కోసం అందరూ సహకరించాలని కోరారు. ప్రతి ఒక్కరూ యోగాను తమ జీవితంలో ఒక భాగంగా చేసుకోవాలని సూచించారు. శరీరాన్ని ఎంత ఆరోగ్యంగా ఉంచుకుంటే, మనం చేసే పనిలో అంతటి అంకితభావం ఉంటుందని తెలిపారు. వికసిత్ భారత్, విజన్ ఆంధ్రప్రదేశ్ 2047 వంటి లక్ష్యాలను సాధించాలంటే పౌరులందరూ ఆరోగ్యంగా ఉండటం అవసరమన్నారు. ఈ



యోగాసనాలు సరళంగా ఉండి ప్రతి ఒక్కరూ సులభంగా ప్రాక్టీస్ చేసేలా ఉంటాయని కలెక్టర్ వెల్లడించారు. రోజుకు 45 నిమిషాల పాటు సమయం కేటాయిస్తే సరిపోతుందని తెలిపారు. జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విజయవాడ వీఎంసీ స్టేడియం, అంబేద్కర్ కళా వేదికలో రాష్ట్ర స్థాయి కార్యక్రమం ఉంటుందని.. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజలందరూ ఈ యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొని ఆరోగ్యవంతమైన సమాజ స్థాపనకు సహకరించాలని కలెక్టర్ లక్ష్మీశ పిలుపునిచ్చారు.కృష్ణాజిల్లా పామర్రు మొవ్వ మండలం కూచిపూడిలో యోగాంధ్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. కృష్ణా జిల్లా కలెక్టర్ బాలాజీ, పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా, అధికార ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కూచిపూడి కళాకారులు, విద్యార్థులతో కలిసి కలెక్టర్, ఎమ్మెల్యే సామూహిక యోగాసనాలు వేశారు. విద్యార్థుల యోగా విన్యాసాలు అందిరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కలెక్టర్ బాలాజీ మాట్లాడుతూ.. ప్రజలందరూ యోగాపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని... అప్పుడే అనేక వ్యాధులకు దూరంగా ఉంటామన్నారు. యోగా సాధన ద్వారా కలిగే ప్రయోజనాలు అనేకమని, మానసిక చైతన్యం పెరుగుతుందని చెప్పారు. ముఖ్యంగా బాల్య దశ నుంచే యోగా అలవాటు చేసుకుంటే ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందని కలెక్టర్ తెలిపారు.ప్రకృతి అందించిన వరం యోగా: ఎమ్మెల్యేప్రపంచ ప్రసిద్ధిగాంచిన కూచిపూడిలో యోగాంధ్ర వేడుకలు జరగడం సంతోషకరమని ఎమ్మెల్యే కుమార్ రాజా తెలిపారు. 76 ఏళ్ల వయసులో సీఎం చంద్రబాబు ఇంత చురుగ్గా ఉండడానికి కారణం... ఆయన దశాబ్దాలుగా యోగా సాధన చేయడమే అని చెప్పుకొచ్చారు. ప్రకృతి మనకు అందించిన గొప్ప వరం యోగా అని అన్నారు. యోగా చేద్దాం.... ఆరోగ్యంగా జీవిద్దాం అన్నది అందరి నినాదం కావాలని ఎమ్మెల్యే కుమార్ రాజా పేర్కొన్నారు.

## గుడివాడ అమర్‌నాథ్ వ్యాఖ్యలపై ఏపీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రియాక్షన్

**అమరావతి, జూన్ 16:** వైసీపీ నేత, మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ వ్యాఖ్యలపై ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డా. రాయపాటి శైలజ స్పందించారు. (మంగళవారం) మీడియాతో మాట్లాడుతూ.. మహిళల గౌరవాన్ని కించపరిచే వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఏపీ హోంమంత్రి అనిత గురించి గుడివాడ అమర్‌నాథ్ చేసిన వ్యాఖ్యలు తీవ్రంగా ఖండించాల్సినవే అని చెప్పుకొచ్చారు. రాజకీయాల్లో విమర్శలు సహజమని.. కానీ మహిళలను అవమానించేలా మాట్లాడటం ఏమాత్రం సమర్థనీయం కాదన్నారు. ఒక మహిళా మంత్రిని 'మేకప్ మంత్రి' అని సంబోధించడం ఆమెను మాత్రమే కాదు, మహిళలందరినీ అవమానించినట్టే అని మండిపడ్డారు.మహిళల రూపం, దుస్తులు, మేకప్ గురించి మాట్లాడటం రాజకీయ విమర్శ కాదని... అది మహిళల గౌరవాన్ని కించపరచడమే అని శైలజ వ్యాఖ్యానించారు. ఒక మహిళను ఆమె రూపాన్ని బట్టి కాదని, ఆమె పనితీరు, సామర్థ్యాన్ని బట్టి అంచనా వేయాలన్నారు. ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధులు ఇలాంటి వ్యాఖ్యలు చేయడం మరింత బాధాకరమన్నారు. రాజకీయ విభేదాలు ఉంటే



విధానాలపై చర్చించాలి గానీ, వ్యక్తిగత దూషణలకు దిగకూడదన్నారు. మహిళల గౌరవాన్ని దెబ్బతీసే వ్యాఖ్యలు సమాజానికి తప్పుడు సంకేతాలు పంపుతాయన్నారు. ఈ వ్యాఖ్యలను సమాజం అంగీకరించదు. మహిళలకు రాజకీయాల్లో 33 శాతం రిజర్వేషన్ గురించి దేశవ్యాప్తంగా చర్చ జరుగుతున్న ఈ సమయంలో ఇలాంటి వ్యాఖ్యలు చేయడం అత్యంత విచారకరమని రాయపాటి శైలజ అన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు మరింత మంది మహిళలు రాజకీయాల్లోకి రావాలనే ఆసక్తిని దెబ్బతీసే ప్రమాదం ఉందన్నారు. అమర్‌నాథ్ వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని మహిళలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని రాయపాటి శైలజ డిమాండ్ చేశారు.

## ఆక్వాఫీడ్ ధరలు తగ్గించాల్సిందే.



**అమరావతి :** ఆక్వాఫీడ్ ధరలు తగ్గించాల్సిందేనని లేదంటే ఆక్వా రైతులతో కలిసి ఉద్యమిస్తామని ఏపీలోని కూటమి ప్రభుత్వానికి మాజీ సీఎం వైఎస్ జగన్ హెచ్చరించారు. తాడేపల్లి వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యాలయంలో జగన్‌తో ఆక్వా రైతులు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ..వైసీపీ హయాంలో ఆక్వా రైతుల కోసం ఎంతో కృషి చేశామన్నారు.కానీ చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. నేడు రైతులు ఏపీలో దుర్భరమైన పరిస్థితులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెంచిన ఆక్వాఫీడ్ ధరల్ని ఈ నెలాఖరులోగా తగ్గించాలని, లేదంటే రైతుల తరఫున పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రైతులకు వైసీపీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు

## మాజీ మంత్రి బాలినేనికి మరో పదవి.. కీలక బాధ్యతలు అప్పగించిన పవన్ కళ్యాణ్

జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పార్టీ బలోపేతంపై ఫోకస్ పెట్టారు. రాబోయే రోజుల్లో పార్టీని బలోపేతం చేసేందుకు మిగిలిన రాజకీయ పార్టీల నుంచి నేతల్ని, విద్యా వంతులు, సామాజికవేత్తలు, తటస్థుల్ని పార్టీలోకి ఆహ్వానించాలని భావిస్తున్నారు. జనసేన పార్టీలో చేరికల సమన్వయానికి జాయినింగ్స్ కమిటీని నియమించారు పవన్ కళ్యాణ్. మొత్తం14 మంది సభ్యులతో ఆంధ్ర ప్రదేశ్ కమిటీ ఏర్పాటు చేయగా.. మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డికి బాధ్యతలు అప్పగించారు. ఇప్పటికే బాలినేనిని ఉమ్మడి రాయలసీమ జిల్లాలతో పాటు ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు సంబంధించి.. స్థానిక సంస్థల ఎన్నికలు, డీలిమిటేషన్ (నియోజకవర్గాల పునర్విభజన) ప్రక్రియ బాధ్యతలు అప్పగించారు. తాజాగా పార్టీలో



చేరికలకు సంబంధించిన కమిటీలో నియమించారు.జనసేన పార్టీ జాయినింగ్స్ కమిటీలో మొత్తం 14 మంది సభ్యులు ఉన్నారు. వీరంతా ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి జనసేన పార్టీలో చేరికల్ని సమన్వయం చేస్తారు. జనసేన పార్టీ నియమించిన కమిటీలో ఎమ్మెల్యేలు బొలిశెట్టి శ్రీనివాస్, పంతం నానాజీ, వంశీకృష్ణ శ్రీనివాస్, ఎంపీ లింగమనేని రమేష్‌లు ఉన్నారు. అలాగే మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి , మాజీ ఎమ్మెల్యేలు కిలారి రోశయ్య, సామినేని ఉదయభానులను నియమించారు. జనసేన పార్టీ సీనియర్ నేతలు కొటికలపూడి చినబాబు, డా. హరిప్రసాద్, డా. పెదపూడి విజయ్ కుమార్, కొరికాన రవికుమార్, వంపూరు గంగులయ్య, టి సి వరుణ్, ఆరణి మదన్‌లను కూడా కమిటీలో నియమించారు.ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న పవన్ కళ్యాణ్.. అక్కడి నుంచి రాగానే ఈ చేరికల కమిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేస్తారు. జనసేన పార్టీలోకి చేరికలపై దిశానిర్దేశం చేయనున్నారని జనసేన పార్టీ తెలిపింది. ఆంధ్రప్రదేశ్ మాత్రమే కాదు తెలంగాణలో కూడా త్వరలోనే జనసేన పార్టీకి జాయినింగ్స్ కమిటీని నియమించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. మొన్నటి వరకు పాలనాపరమైన అంశాలతో బిజీగా ఉన్న పవన్ కళ్యాణ్.. కొద్దిరోజులుగా పార్టీ బలోపేతంపై ఫుల్‌గా ఫోకస్ పెట్టారు. వరుసగా జనసేన పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, నేతలతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. తాజాగా చేరికల కోసం కమిటీని నియమించారు.. ఏపీ మాత్రమే కాదు తెలంగాణలో కూడా పార్టీని బలోపేతం చేస్తామంటున్నారు పవన్ కళ్యాణ్.

# రాహుల్ గాంధీ ఒక పెద్ద జోక్- రాజకీయ పరిణతి లేని లీడర్



**న్యూ ఢిల్లీ :** లోక్‌సభలో విపక్షనేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై డీఎంకే మండిపడింది. రాహుల్‌ను ఒక పెద్ద జోక్ అంటూ వెక్కిరి ంచింది. కాంగ్రెస్ రాజకీయ మనుగడ కోసం పోరాడుతున్నప్పుడు తాము ఆ పార్టీని భుజాలపై మోశామని పేర్కొంది. కానీ ఒక కొత్త మెరిసే బొమ్మను (విజయ్‌ను ఉద్దేశించి) చూడగానే కాం గ్రెస్ పడవ నుంచి దూకేసిందని మండిపడింది. ఈ మేరకు డీఎంకే ఐటీ విభాగం హస్తం పార్టీపై విమర్శలు గుప్పిస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టింది.'విపక్షాల చీలికకు రాహులే కారణం' మరోవైపు, ప్రతిపక్షాల ఐక్యతను రాహుల్ బలహీనపరుస్తున్నారని డీఎంకే పత్రిక మురసోలి ఆరోపించింది. ఇండియా బ్లాక్ సమావేశం అనంతరం రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను తప్పుపట్టింది. ప్రతిపక్ష పార్టీల మధ్య చీలికలకు కాంగ్రెస్ నాయకుడే స్వయంగా కారణమయ్యారని విమర్శించింది. అయితే ఇండియా కూటమిలోని ఇతర ప్రతిపక్ష పార్టీలు లేవనెత్తిన అంశాలకు తాము మద్దతు కొనసాగిస్తామని స్పష్టం చేసింది. రాహుల్ గాంధీ ప్రతిపక్షాల ఐక్యత గురించి బోధిస్తూనే, దానిని బలహీనపరుస్తున్నారని మండిపడింది. ఈ మేరకు డీఎంకే పత్రిక మురసోలిలో సోమవారం ప్రచురితమైన సంపాదకీయంలో పేర్కొంది.'రాహుల్ విపక్షాల ఐక్యత గురించి ఉపన్యాసాలు ఇస్తున్నారు.తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు- 2026లో డీఎంకేతో కలిసి కాంగ్రెస్ పోటీ చేసింది. ఈ క్రమంలో ఐదు అసెంబ్లీ సీట్లను హస్తం పార్టీ గెలుచుకుంది. ఆ తర్వాత డీఎంకే కూటమికి కటీఫ్ చెప్పి విజయ్ నేతృత్వంలోని టీవీకే ప్రభుత్వంలో సంకీర్ణ భాగస్వామిగా చేరింది. దీంతో కాంగ్రెస్, డీఎంకే మధ్య విభేదాలు భగ్గుమన్నాయి. ఇటీవలే జరిగిన ఇండియా కూటమి సమావేశంలోనూ డీఎంకే పాల్గొనలేదు. తాజాగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌పై డీఎంకే తన పత్రిక మురసోలి సంపాదకీయంలో విరుచుకుపడింది. రాహుల్ గాంధీ విపక్ష పార్టీల ఐక్యత గురించి ఉపన్యాసాలు ఇస్తున్నారని, కానీ వివిధ రాష్ట్రాల్లో ఆ ఐక్యతను ఎవరు బలహీనపరిచారు? అని ఎద్దేవా చేసింది. కేరళలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం సమయంలో కేరళ అప్పటి సీఎం పినరయి విజయన్‌కు బీజేపీతో రహస్య అవగాహన ఉందని రాహుల్ ఆరోపించారని ప్రస్తావించింది. ఈ ఆరోపణలపై కమ్యూనిస్టు నాయకులు తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశారని గుర్తుచేసింది. ఇటువంటి విమర్శల దాడులు బీజేపీని ఎదుర్కోవడం కంటే కాంగ్రెస్ తన మిత్రపక్షాలను లక్ష్యంగా చేసుకోవడానికే ఎక్కువ ఆసక్తి చూపుతోందా? అని వామపక్ష నాయకులు ప్రశ్నించేలా చేశాయని ఆరోపించింది.బీజేపీని సవాలు చేసేందుకు ఇండియా బ్లాక్‌లోని పార్టీలు మెరుగైన స్థితిలో ఉన్నప్పటికీ, వివిధ రాష్ట్రాల్లో అధికారంలోకి వస్తున్న ఆ పార్టీల ప్రయోజనాలకు వ్యతిరేకంగా రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పదేపదే పనిచేశాయని కూడా మురసోలి తన సంపాదకీ యంలో ఆరోపించింది. ప్రభుత్వాలు ఏర్పాటు చేసే తమ అవకాశాలను దెబ్బతీస్తోందని కూటమి భాగస్వాములే ఆరోపించినప్పుడు, కాంగ్రెస్ ఇప్పుడు ప్రతిపక్షాల ఐక్యత గురించి ఎలా మాట్లాడగలదని ప్రశ్నించింది. ఇండియా కూటమి సమావేశంలో వామపక్షాలు, సమాజ్‌వాదీ పార్టీ సహా పలు ఇండియా బ్లాక్ భాగస్వామ్య పార్టీలు కాంగ్రెస్‌ను విమర్శించాయని పేర్కొంది. రాహుల్ గాంధీ రాజకీయ వైఖరి ప్రతిపక్ష కూటమిలో పదేపదే ఘర్షణలకు దారితీసిందని వాదించింది. 'డీఎంకేకు కాంగ్రెస్ ద్రోహం చేసిందితమిళ నాడు అసెంబ్లీ ఎన్నికల్లో కూటమిగా పోటీ చేసి సీట్లు గెలిచినప్పటికీ కాంగ్రెస్ డీఎంకేకు ద్రోహం చేసిందని మురసోలి తన సంపాదకీయంలో పేర్కొంది. టీవీకే నేతృత్వంలోని ప్రభుత్వంలో చేరాలన్న కాంగ్రెస్ ఎమ్మెల్యేల నిర్ణయం ఆ పార్టీ అధినాయకత్వం ఆమోదంతోనే జరిగిందని ఆరోపించింది. ప్రతిపక్ష పార్టీలు బీజేపీ కంటే ఎక్కువగా కాంగ్రెస్‌పైనే విమర్శలు గుప్పిస్తున్నాయని ఎద్దేవా చేసింది. ఇండియా కూటమిలో పెరుగుతున్న ఘర్షణకు రాహుల్ గాంధీ రాజకీయ అపరిపక్వత, స్థిరత్వం లేకపోవడమే కారణమని ఆరోపించింది. విపక్ష కూటమిలో అమృతానికి బదులుగా విషం చిలకడానికి ఎవరు బాధ్యులు అని ప్రశ్నించింది. కూటమిలో ఉన్న ప్రస్తుత సమస్యలలో చాలా వరకు కాంగ్రెస్ వల్లేనని పేర్కొంది.స్పందించిన కాంగ్రెస్- ఏమందంటే?అయితే మురసోలి సంపాదకీయంలో కాంగ్రెస్, ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీపై ఆరోపణలను హస్తం పార్టీ అనుగుణంగానే తమ పార్టీ వ్యవహరించిందని పేర్కొన్నాయి. కాంగ్రెస్ తమిళనాడు ప్రజల తీర్పును గౌరవించిందని వెల్లడించాయి. తమ -ర్టీ డీఎంకేను గానీ, ఇండియా కూటమిని బలహీనపరిచిందన్న ఆరోపణలను తోసిపుచ్చాయి.

# నీట్ రీ-ఎగ్జామ్‌కు ఇంత భద్రత ఎందుకు



**న్యూ ఢిల్లీ :** నీట్-యూజీ రీ-ఎగ్జామినేషన్ కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న భారీ భద్రతా ఏర్పాట్లపై తమిళనాడు బీజేపీ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలై ప్రశ్నలు లేవనెత్తారు. ఇటీవల జరిగిన పేపర్ లీక్ వివాదం నేపథ్యంలో రీ-ఎగ్జామ్ నిర్వహించేందుకు అధికారులు కఠిన చర్యలు చేపడుతున్నారు. అయితే ఒక పరీక్ష నిర్వహణ కోసం అంత పటిష్ఠ భద్రత ఎందుకని అన్నామలై ప్రశ్నించారు 'ఐఏఎఫ్ విమానాలతో కూడిన సీఆర్పీఎఫ్, సీఐఎస్ఎఫ్ భద్రత.. ఏఐ నిఘాతో కూడిన సీసీటీవీల పర్యవేక్షణ.. ప్రవేశానికి ముందు బయోమెట్రిక్, ఫేస్ ఐడీ.. పలు అంచెల తనిఖీలు.. ప్రధానమంత్రి కార్యాలయం నుంచి ప్రత్యక్ష పర్యవేక్షణ.. అవును, మీరు చదివింది నిజమే.. ఇవి ఉన్నత-స్థాయి, రహస్య, సైనిక-శ్రేణి సాఫ్ట్‌వేర్‌ను కొనుగోలు చేయడానికి చేసిన ఏర్పాట్లు కావు. ఇవి జూన్ 21, 2026న జరగనున్న నీట్ రీటెస్ట్ కోసం విద్యా మంత్రిత్వ శాఖ చేసిన ఏర్పాట్లు' అని ట్వీట్ చేశారు 'లీకేజీలను అరికట్టడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు .. ఇది మన పరీక్షా వ్యవస్థ మొత్తం ఉద్దేశ్యాన్ని, పరీక్ష ని తగ్గించాలనే ఎన్ఈపీ 2020 లక్ష్యాన్ని నీరుగారుస్తోంది. కేంద్రం తీసుకున్న ఈ చర్యలు సమస్యను పరిష్కరించకపోగా, మరిన్ని ఇబ్బందులు సృష్టించవచ్చు' అన్నామలై పేర్కొన్నారు.

# భవానీపూర్ ఫలితాలపై హైకోర్టులో మమతాబెనర్జీ పిటిషన్




**కోల్‌కతా:** తృణమూల్ కాంగ్రెస్‌లో తలెత్తిన సంక్షోభం ఆ పార్టీని ఉక్కిరిబిక్కిరి చేస్తున్న తరుణంలో భవానీ పూర్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను ఆ పార్టీ అధినేత్రి, మాజీ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ మంగళవారంనా డు సవాలు చేశారు. కోల్‌కతా హైకోర్టులో ఈమేరకు పిటిషన్ దాఖలు చేశారు. టీఎంసీ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర ఓటమి చవిచూసిన అనంతరం మమతాబెనర్జీ హైకోర్టును ఆశ్రయించడం ఇది రెండోసారి. భవానీపూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఇటీవల పోటీ చేసిన మమతా బెనర్జీ అక్కడి నుంచి ఓటమి పాలయ్యారు. బీజేపీ అభ్యర్థి సువేందు అధికారి చేతిలో 15,105 ఓట్ల తేడాతో ఓడిపోయారు. పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను మే 4న ప్రకటించారు. బీజేపీ భారీ విజయం సాధించడంతో సువేందు అధికారి కొత్త ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టారు.

# భారత్-రష్యా అణు సహకారానికి మరో ముందడుగు



**న్యూ ఢిల్లీ :** దేశంలోని అతిపెద్ద ఇంధన ప్రాజెక్టుల్లో ఒకటైన తమిళనాడులోని కూడంకుళం అణు విద్యుత్ ప్రాజెక్టు (కేకేఎన్‌పీపీ)లో మరో ముందడుగు పడింది. కూడంకుళం ప్రాజెక్టు యూనిట్-5 రియాక్టర్ భవనంలో రియాక్టర్ ప్రెషర్ వెసెల్ (ఆర్‌పీవీ)ను విజయవంతంగా ఏర్పాటు చేసినట్లు న్యూక్లియర్ పవర్ కార్పొ రేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఎన్‌పీసీఐఎల్) ప్రకటించింది. ఈ విజయంతో యూనిట్-5 నిర్మాణ పనులు మరింత కీలక దశలోకి ప్రవేశి ంచాయి. ఇది భారత్-రష్యా అణు సహకారానికి నిదర్శనంగా నిలిచింది. ఇటీవల అణుశక్తి నియంత్రణ మండలి (ఏఈఆర్‌బీ) యూనిట్-5, యూనిట్-6ల్లో ప్రధాన పరికరాల ఏర్పాటుకు అనుమతి ఇచ్చింది. దీంతో కీలక అణు పరికరాల అమరిక ప్రారంభమైంది. ఈ అనుమతుల అనంతరం రియాక్టర్ ప్రెజర్ వెసెల్ ఏర్పాటు విజయవంతంగా పూర్తికావడం ప్రాజెక్టు పురోగతిలో ముఖ్యమైన అడుగు. సుమారు 320 టన్నుల బరువున్న రియాక్టర్ ప్రెజర్ వెసెల్‌ను అణు విద్యుత్ కేంద్రానికి గుండెకాయగా భావిస్తారు. ఇందులోనే అణు విచ్ఛిత్తి ప్రక్రియ జరిగే రియాక్టర్ కోర్ ఉంటుంది. అణుశక్తి ఉత్పత్తి మొత్తం ఈ వ్యవస్థ చుట్టూనే తిరుగుతుంది. అందుకే దీని ఏర్పాటు ప్రాజెక్టు నిర్మాణంలో అత్యంత కీలక ఘట్టంగా పరిగణిస్తుంది. అత్యాధునిక సాంకేతికతతో అమరికఈ భారీ పరికరాన్ని ప్రత్యేక హెవీ-లిఫ్ట్ క్రేన్ల సహాయంతో అమర్చినట్లు ఎన్‌పీసీఐఎల్ తెలిపింది. కచ్చితమైన ప్రణాళిక, ఇంజినీరింగ్ నైపుణ్యం, నాణ్యత ప్రమాణాలు, కఠిన భద్రతా నిబంధనలను పాటిస్తూ ఈ ప్రక్రియ పూర్తి చేసినట్లు వెల్లడించింది. ఈ ఏర్పాటుతో పాటు అణు విద్యుత్ కేంద్రంలోని 'న్యూక్లియర్ స్టీమ్ అమరిక కూడా ప్రారంభమవుతుందని సంస్థ పేర్కొంది. దీంతో యూనిట్-5 నిర్మాణం మరింత వేగం అందుకోనుంది. 6వేల మెగావాట్ల సామర్థ్యం వైపుకూడంకుళం ప్రాజెక్టులో ఇప్పటికే యూనిట్-1, యూనిట్-2 పూర్తి సామర్థ్యంతో విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నాయి. ఈ రెండు యూనిట్లు కలిపి ఇప్పటివరకు దాదాపు 130 బిలియన్ యూనిట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేశాయి. దీంతో సుమారు 112 మిలియన్ టన్నుల కార్బన్ డయాక్సైడ్ ఉద్గారాలను తగ్గించగలిగినట్లు ఎన్‌పీసీఐఎల్ వెల్లడించింది. ప్రస్తుతం యూనిట్-3, 4, 5, 6 నిర్మాణ పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయి. ఈ నాలుగు యూనిట్లు కూడా పూర్తయితే కూడంకుళం అణు విద్యుత్ కేంద్రం మొత్తం 6,000 మెగావాట్ల స్థాపిత సామర్థ్యాన్ని సాధించనుంది. దీంతో ఇది దేశంలోనే అతిపెద్ద అణు విద్యుత్ కేంద్రాల్లో ఒకటిగా అవతరించనుంది. ఇదిలా ఉండగా ప్రభుత్వం 2047 నాటికి భారత అణు విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని 100 గిగావాట్లకు పెంచాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. ఈ లక్ష్య సాధనలో కూడంకుళం అణు విద్యుత్ ప్రాజెక్టు అత్యంత కీలక పాత్ర పోషించనుంది. భారత్-రష్యా భాగస్వామ్యానికి నిదర్శనంఈ ప్రాజెక్టు భారత్-రష్యా అణుశక్తి సహకారానికి ప్రతీకగా నిలుస్తోంది. కూడంకుళం ప్రాజెక్టు నిర్మాణంలో రష్యాకు చెందిన అటమ్‌స్ట్రోయ్‌ఎక్స్‌పోర్ట్ (ఏఎస్ఈ) సంస్థ కీలక భాగస్వామిగా వ్యవహరిస్తోంది. ఈ విజయానికి ఎన్‌పీసీఐఎల్, ఏఎస్ఈ సంస్థల మధ్య ఉన్న సమన్వయం, సాంకేతిక సహకారమే కారణమని సంస్థ పేర్కొంది. ఇటీవల సెయింట్ పీటర్స్‌బర్గ్ అంతర్జాతీయ ఆర్థిక సదస్సు సందర్భంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కూడా కూడంకుళం ప్రాజెక్టును ప్రస్తావించారు. ఇంధన రంగంలో భారత్-రష్యా భాగస్వామ్యం మరింత బలోపేతమవుతోందని, ముఖ్యంగా అణు ఇంధన రంగంలో కుడంకుళం ప్రాజెక్టు సహకారానికి ప్రతీకగా నిలుస్తోందని పేర్కొన్నారు. అంతకుముందు విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ సైతం రష్యా భారతదేశానికి పౌర అణుశక్తి రంగంలో అత్యంత ముఖ్యమైన భాగస్వామి అని, కూడంకుళం ప్రాజెక్టు ఆ సహకారానికి అద్భుత ఉదాహరణ అని వ్యాఖ్యానించారు.

# మమత వర్గంతో చర్చించాకే టీఎంసీ రెబల్ ఎంపీల విలీనంపై స్పీకర్ నిర్ణయం!



**న్యూ ఢిల్లీ :** టీఎంసీ పార్టీ రెబల్ ఎంపీలు తాము నేషనలిస్ట్ సిటిజన్స్ పార్టీ ఆఫ్ ఇండియాలో (ఎన్‌సీపీఐ) విలీనమయ్యామని, తమకు లోక్‌సభలో ప్రత్యే కంగా సీట్లు కేటాయించాలని స్పీకర్ ఓం బిర్లాను కోరిన నేపథ్యంలో ఆయన నిర్ణయంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. తిరుగుబాటు చేసిన 20 మంది తృణమూల్ కాంగ్రెస్ ఎంపీల స్థితిగతులను లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా పరి శీలిస్తున్నారని, రెండు వర్గాల వాదనలు విన్న తర్వాతే నిర్ణయం తీసుకుంటారని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఇప్పటికే లోక్‌సభ స్పీకర్ కార్యాలయం మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీ ఎంపీల బృందానికి అధికారిక సమావేశం కోసం ఆహ్వానిస్తూ ఈ-మెయిల్ పంపిందని స్పష్టం చేశాయి. తిరుగుబాటు వర్గం కోరిన విలీన అభ్యర్థనపై, పార్టీ అధికారిక నాయకత్వంతో చర్చించిన తర్వాతే స్పీకర్ నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని వెల్లడించాయి. కాగా, టీఎంసీ లోక్‌సభ సభ్యుల బృందంలో అధికారికంగా చీలిక ఏర్పడిన నేపథ్యంలో ఈ పరిణామం జరిగింది.పదవుల కోసం టీఎంసీ రెబల్ ఎంపీలు కొట్లాడుకుంటున్నారు : కీర్తి ఆజాద్‌నేషనలిస్ట్ సిటిజెన్స్ పార్టీ ఆఫ్ ఇండియాలో విలీనమయ్యామని ఇటీవలే తిరుగుబాటు టీఎంసీ ఎంపీలు ప్రకటించారు. తమకు ప్రత్యేక సీట్లు కేటాయించాలని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను కలిసి విజ్ఞప్తి చేశారు. తమకు తృణమూల్ మొత్తం ఎంపీల్లో 2/3వంతుకు మించి మెజారిటీ ఉందన్నారు. అందుకే ముందడుగు వేస్తున్నామని, ప్రధాని మోదీ నాయకత్వంలోని ఎన్‌డీఏతో కలిసి దేశం కోసం పని చేస్తామని వివరించారు. ఈ పరిణామంపై టీఎంసీ ఎంపీ కీర్తి ఆజాద్ స్పందించారు. ఈ చర్యను తప్పుదోవ పట్టించేది, అప్రజాస్వామికమని మండిపడ్డారు. టీఎంసీ పార్టీ పూర్తిగా మమతా బెనర్జీ నాయకత్వంలోనే ఉందని స్పష్టం చేశారు. పార్లమెంటరీ స్థాయిలో అసలు ఉనికి లేని పార్టీలో టీఎంసీ రెబల్ ఎంపీలు ఎలా విలీనం అవుతారు? అని ప్రశ్నించారు. పదవుల కోసం రెబల్ ఎంపీలు తమలో తాము కొట్లాడుకుంటున్నారని ఆరోపించారు.'మమతదే టీఎంసీ పార్టీ'"నిజమైన తృణమూల్ కాంగ్రెస్ పార్టీ మమతా బెనర్జీదే. టీఎంసీ మమతదేనని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు రాసిన లేఖలో స్పష్టంగా పేర్కొన్నాం. 20 మంది తిరుగుబాటు టీఎంసీ ఎంపీలు స్పీకర్‌కు ఇచ్చిన లేఖ తప్పుదోవ పట్టించేలా ఉంది. తిరుగుబాటు ఎంపీల బృందం వ్యక్తిగత ప్రయోజనాల కోసం పనిచేస్తోంది. ఇప్పటికే వారిలో అంతర్గత విభేదాలు తలెత్తాయి. ఎవరు మంత్రి కావాలనే విషయంలో ఆ ద్రోహుల (తిరుగుబాటు టీఎంసీ ఎంపీలనుద్దేశించి) మధ్య వివాదం నెలకొంది. రెబల్ ఎంపీలు విలీనం అయిన పార్టీ(నేషనలిస్ట్ సిటిజన్స్ పార్టీ ఆఫ్ ఇండియా)కి పార్లమెంట్‌లో ఎలాంటి ప్రాతినిధ్యం లేదు, అది గుర్తింపు లేని, రిజిస్టర్ కాని పార్టీ. దానికి ఎలాంటి ఉనికి లేదు. ఆ పార్టీలో తిరుగుబాటు టీఎంసీ ఎంపీల విలీనం ప్రజాస్వామ్యబద్ధం కాదు. " అని కీర్తి ఆజాద్ తెలిపారు.వార్తల్లో నిలిచిన నేషనలిస్ట్ సిటిజన్స్ పార్టీ ఆఫ్ ఇండియాఏమాత్రం పేరు ప్రఖ్యాతులు లేని నేషనలిస్ట్ సిటిజన్స్ పార్టీ ఆఫ్ ఇండియా పార్టీ ఒక్కసారిగా వార్తల్లో నిలిచింది. అందుకు ప్రధాన కారణం తృణమూల్ కాంగ్రెస్ పార్టీ నుంచి 20 మంది తిరుగుబాటు ఎంపీలు అందులో విలీనం కావాలని నిర్ణయించుకోవడమే. ఈ పార్టీకి ఎంపీ, ఎమ్మెల్యేలు గానీ లేరు. కాగా, 2023లో జరిగిన త్రిపుర శాసనసభ ఎన్నికల్లో నాలుగు స్థానాల్లో నేషనలిస్ట్ సిటిజన్స్ పార్టీ ఆఫ్ ఇండియా బరిలోకి దిగింది. పార్టీ ఫిరాయింపులు చేసే వారిని తిరస్కరించాలన్న నినాదంతో ఆ పార్టీ ఎన్నికల ప్రచారం చేసింది. పోటీ చేసిన మూడు స్థానాల్లో ఆ పార్టీ అభ్యర్థులకు నోటా కంటే తక్కువ ఓట్లు రావడం గమనార్హం.

# ఆధార్ కార్డు దుర్వినియోగంపై పిటిషన్.. కేంద్రం, రాష్ట్రాలకు సుప్రీం కోర్టు నోటీసులు




**న్యూ ఢిల్లీ :** ఆధార్ కార్డుల దుర్వినియోగంపై దాఖలైన ఒక పిటిషన్‌పై సుప్రీం కోర్టు తాజాగా విచారణ చేపట్టింది. ఆధార్‌ను కేవలం ఐడీ ప్రూఫ్‌గా పరిగణించాలంటూ దాఖలైన పిటిషన్‌పై స్పందించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది. అశ్వినీ కుమార్ అనే న్యాయవాది ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. ఆధార్ కార్డు కేవలం ఐడీ ప్రూఫ్‌గా మాత్రమే వినియోగమయ్యేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ఎన్నికల సంఘానికి మార్గదర్శకాలు జారీ చేయాలని సర్వోన్నత న్యాయస్థానాన్ని అభ్యర్థించారు. పౌరసత్వం, స్థానికత, నివాస ధ్రువీకరణ పత్రంగా ఆధార్ వినియోగం కాకుండా స్పష్టమైన మార్గదర్శకాలు ఉండాలని అభ్యర్థించారు. కొత్త ఓటర్ రిజిస్ట్రేషన్ దరఖాస్తులో డేట్ ఆఫ్ బర్త్‌కు ధ్రువీకరణగా ఆధార్ వినియోగం ఆధార్ చట్టంలోని సెక్షన్ 9 ప్రకారం చెల్లదని అన్నారు.ఆధార్ కార్డు పౌరసత్వానికి ప్రూఫ్ కాదని స్పష్టమైన మార్గదర్శకాలు ఉప్పటికీ దుర్వినియోగం అవుతోందని అన్నారు. వయసు ధ్రువీకరణ, పౌరసత్వం, స్థానికత, స్కూలు అడ్మిషన్లు, ఆస్తుల కొనుగోళ్లు, బర్త్ సర్టిఫికేట్‌కు దరఖాస్తు వంటి సందర్భాల్లో ఆధార్ దుర్వినియోగం అవుతోందని ఆరోపించారు. దీనికి తోడుకు కొత్త ఓటర్ రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన ఫార్మ్-6లో కూడా పుట్టిన రోజు ధ్రువీకరణ, నివాసధ్రువీకరణ పత్రంగా దుర్వినియోగం అవుతోందని అన్నారు. కాబట్టి, ఆధార్‌ను కేవలం ఐడీ ప్రూఫ్‌గా పేర్కొంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాలు జారీ చేసేలా చర్యలు తీసుకోవాలంటూ సుప్రీం కోర్టును ఆశ్రయించారు.

# అణ్వాయుధాలు వదులుకునేందుకు ఇరాన్ అంగీకరించింది

**న్యూయార్క్:** అమెరికా, ఇరాన్ మధ్య శాంతి ఒప్పందం కుదిరిన విషయం తెలిసిందే. అయితే అణ్వాయుధాలను కలిగి ఉండబోమని ఇరాన్ అంగీకరించినట్లు సోమవారం డోనాల్డ్ ట్రంప్ తెలిపారు. ఇక తమ శాంతి ఒప్పందంలో భాగంగా ఇరాన్‌కు 300 మిలియన్ల డాలర్ల ఇవ్వనున్నట్లు వస్తున్న వార్తలను ఆయన ఖండించారు. ట్రంప్ తన ట్రుత్ సోషల్‌లో స్పందించారు. ఇరాన్‌తో కుదిరే డీల్‌లో.. అణ్వస్త్రాలను డెవలప్ చేయబోమని ఆ దేశం అంగీకరించనున్నట్లు ట్రంప్ చెప్పారు. ఇరాన్, అమెరికా మధ్య ఎంవోయూ కుదిరినట్లు వార్తలు వెలుబడుతున్న విషయం తెలిసిందే. జెనీవాలో శుక్రవారం అధికారికంగా రెండు దేశాల మధ్య సంతకాలు జరిగే అవకాశం ఉన్నది.అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మొదటి రోజు నుంచి స్పష్టంగా ఉన్నారని, ఇరాన్ వద్ద అణ్వాయుధం ఉండబోదని ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఓ వీడియో సందేశంలో పేర్కొన్నారు. అణ్వాయుధ సేకరణ కోసం ఇరాన్‌కు అనుమతి ఇవ్వబోమని ఇజ్రాయల్ ప్రధాని బెంజిమన్ నెతన్యహూ కూడా స్పష్టం చేశారు.

# కేరళలో షిగెల్లా కలకలం- నెలరోజుల్లో 70 కేసులు



**కేరళ:** షిగెల్లా వ్యాధి వ్యాప్తి ఆందోళన కలిగిస్తోంది. జూన్ నెలలోనే 70 కేసులు నమోదవగా, మొత్తం మరణాల సంఖ్య ఐదుకు చేరింది. ఈ నేపథ్యంలో వైరల్, నీటి ద్వారా వ్యాపించే వ్యాధులను నియంత్రించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిపుణులతో కూడిన హైపవర్ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ విషయాన్ని రాష్ట్ర ఆరోగ్య మంత్రి కె. మురళీధరన్ మంగళవారం వెల్లడించారు. మంత్రి తెలిపిన వివరాల ప్రకారం, ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటివరకు రాష్ట్రంలో మొత్తం 146 షిగెల్లా కేసులు నమోదయ్యాయి. వీటిలో ఒక మరణం మార్చిలో సంభవించగా, మిగిలిన నాలుగు మరణాలు జూన్ నెలలో చోటుచేసుకున్నాయి. ఇటీవల కేసులు ఒక్కసారిగా పెరగడం ఆందోళన కలిగిస్తోందన్నారు. షిగెల్లా వ్యాప్తితో పాటు నిపా వైరస్ ముప్పును కూడా ఎదుర్కొనేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) కన్సల్టెంట్ డాక్టర్ ఎస్.ఎస్. లాల్ అధ్యక్షతన హైపవర్ కమిటీని ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ కమిటీ ప్రతి వారం సమావేశమై పరిస్థితిని సమీక్షించి, అధికారులకు తగిన సూచనలు అందిస్తుందని వివరించారు. భవిష్యత్తులో ఇలాంటి అంటువ్యాధులను శాశ్వతంగా నివారించే మార్గాలపై కూడా ఈ కమిటీ అధ్యయనం చేయనుందని తెలిపారు. నిపా వైరస్ పరిస్థితిపై స్పందించిన మంత్రి, ప్రస్తుతం ఒకరికి మాత్రమే పాజిటివ్ నిర్ధరణ అయిందన్నారు. అనుమానితుల నుంచి సేకరించిన 38కుపైగా నమూనాల్లో మిగిలినవన్నీ నెగెటివ్ వచ్చాయని చెప్పారు. ప్రస్తుతం చికిత్స పొందుతున్న వ్యక్తి వెంటిలేటర్‌పై ఉన్నారని తెలిపారు. గత అనుభవాల ఆధారంగా ఈ ఏడాది కూడా నిపా వ్యాప్తిని సమర్థంగా అడ్డుకుంటామని మంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా, షిగెల్లా కేసులు పెరగడానికి ఎన్నికల కోడ్ కారణంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు ఆలస్యమయ్యాయని మంత్రి పేర్కొన్నారు. చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు


EDITOR PRINTER AND PUBLISHER OWNED BY BILLALPURSARA SHIVA KUMAR, PRINTING AT RIYAZ PRINTING PRESS, S NO 22-8-161, BEHIND NAYAAB HOTEL, CHATTA BAZAR, HYDERABAD, TELANGANA - 500002 AND PUBLISHED FROM H.NO: 2-1-602, TARAKARAMA NAGAR, YELLAMMABANDA, KUKATPALLY, MEDCHEL-MALKAJGIRI DIST, TELANGANA-500 072. PRGI: TGTEL/26/A4985. PHONE NO: +91 8686861338, +91 81215 50907 EMAIL : shivakumarlal@gmail.com